జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 155 విశాఖపట్నం | శనివారం 19 ఫిబ్రవరి 2022 | 8 పేజీలు | వెల : 5.00



# గంపెడు ఆశలతో నేతలు..!


## ఉగాదికి కొత్త జిల్లాలతో పాటు కొలువుదీరనున్న కొత్తమంత్రివర్గం..

అమరావతి: ఉగాది కి కొత్త జిల్లాలతో పాటు కొత్తమంత్రులు కొలువుతీరనున్నారన్న ప్రచారంతో ప్రకాశంజిల్లాలో మంత్రి పదవుల కోసం తమ అదృష్టాన్ని పరిక్షించుకునే ఆశావహుల హడావిడి మొదలైంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంత్రివర్గంలో.. ప్రకాశంజిల్లా నుంచి మంత్రి పదవులు ఆశిస్తున్నవారిలో నలుగురు ఎమ్మెల్యేలు ఉన్నారు. కందుకూరు, గిద్దలూరు, సంతనూతలపాడు, దర్శి ఎమ్మెల్యేలు మంత్రి పదవి ఆశిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే మంత్రి పదవి కోసం దర్శి, గిద్దలూరు, సంతనూతలపాడు ఎమ్మెల్యేలు వైఎస్ జగన్ బంధువు, మంత్రి బాలినేని శ్రీనివాసులు రెడ్డి చుట్టూ తిరుగుతున్నారు. మంత్రి బాలినేనితో సఖ్యత లేని కందుకూరు ఎమ్మెల్యే నేరుగా వైఎస్ జగన్‌తో నెల్లూరుజిల్లా నేతల ద్వారా లాబీయింగ్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే, మంత్రి పదవులు ఎవరికి ఇవ్వాలనేది సీఎం స్వయంగా నిర్ణయిస్తారని అధిష్టానం పెద్దలు ఇప్పటికే తేల్చిచెప్పేశారు ప్రస్తుతం వైసిపిలో మంత్రి పదవుల వందేరం హాట్‌టాపిక్‌గా మారింది. రాష్ట్రంలో ఉగాది నుంచే కొత్త జిల్లాలు ఏర్పాటు అవుతాయని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇప్పటికే స్పష్టం చేసిన నేపథ్యంలో.. జిల్లాల ఏర్పాటుపై కలెక్టర్లు కసరత్తు ప్రారంభించారు. ఉగాది నుంచే కొత్తజిల్లాల్లో కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాదికారులు కార్యకలాపాలు నిర్వహించనున్నారు. (మిగతా 2లో..)

## గోదావరి -కావేరీ నదుల అనుసంధానికి ముందడుగు..

### రాష్ట్రాల సూచనల మేరకే ప్రాజెక్టు డిజైన్లు: కేంద్రం

ఢిల్లీ: గోదావరి -కావేరీ నదుల అనుసంధానికి తొలి అడుగు పడింది. ఐదు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. అన్ని రాష్ట్రాలే ఒకే అంటున్నా తమ నీటి హక్కులకు భంగం కలిగించవద్దని తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తేల్చి చెప్పాయి. మరోవైపు, ముందు మిగులు జలాల లెక్క తేల్చాకే ముందుకు వెళ్లాలని స్పష్టం చేసింది తెలంగాణ. ఈ క్రమంలోనే గోదావరి - కావేరి నదుల అనుసంధానం అంశాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసమే సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక, పుదుచ్ఛేరి రాష్ట్రాలకు చెందిన ప్రభుత్వ ప్రతినిధులు పాల్గొన్నారు. కాగా, భాగస్వామ్య రాష్ట్రాల సూచనల మేరకు ప్రాజెక్టు డిజైన్లలో సవరణలు చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది. గోదావరి - కావేరీ అనుసంధానంపై రాష్ట్రాల అభిప్రాయాల సేకరణ మొదలైంది. తొలి భేటీ ఢిల్లీలో జరిగింది. నీటి లభ్యత ఎక్కడ ఉందన్న దానిపై చర్చ జరిగింది. ఇచ్చంపల్లి దగ్గర నీటి లభ్యత లేదని రెండు తెలుగు రాష్ట్రాలు స్పష్టం చేశాయి. సెంట్రల్ వాటర్ కమిషన్ సైతం అక్కడ నీటి లభ్యత లేదని చెప్పినట్లు తెలుస్తోంది. నీటి లభ్యతపై ముందుగా అధ్యయనం చేయాలని తెలుగు రాష్ట్రాలు డిమాండ్ చేశాయి. దీంతో ఇచ్చంపల్లి దగ్గర నీటి లభ్యతపై స్టడీ




చేస్తుంది కేంద్ర జలశక్తి శాఖ. దీని వల్ల నిర్మాణంలోని ప్రాజెక్టులు, నిర్వహణలో ఉన్న ప్రాజెక్టులకు ఇబ్బంది కలగకూడదని ఏపీ, తెలంగాణ స్పష్టం చేశాయి. గోదావరి ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం వాటా వినియోగం పూర్తిగా జరగాలని సూచించాయి. నదుల అనుసంధానానికి అనుకూలమేనని, తమ రాష్ట్ర అవసరాలు, ప్రాజెక్టులకు ఇబ్బంది కలగకూడదని ఆంధ్రప్రదేశ్ స్పష్టం చేసింది. వరద జలాలనే వినియోగిస్తామన్న ప్రతిపాదన నేపథ్యంలో పోలవరం నుంచి

## చిత్తూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం..

### నలుగురు దుర్మరణం



చిత్తూరు : చిత్తూరు జిల్లా చంద్రగిరి మండలం) ఐతేపల్లి దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ ఢీ కొట్టడంతో కారు నుజ్జు నుజ్జయ్యింది. లారీ కింద కారు ఇరుక్కు పోవడంతో మొత్తం నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ఘటనాస్థలానికి పోలీసులు చేరుకునే లోపే ఆ ప్రాంతమంతా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మృతులంతా విశాఖ జిల్లా గాజువాకకు చెందిన వారుగా గుర్తించారు. తిరుపతి నుంచి వేలూరు గోల్డెన్ టెంపుల్‌కు వెళుతూ వారి కారు ప్రమాదానికి గురైంది. లారీని వెనుక వైపు నుంచి బలంగా ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. కారు అతి వేగంలో ఉన్నప్పుడే అదుపు తప్పి డివైడర్‌ను కొట్టింది. ఆ సమయంలోనే లారీ వెనుక భాగంలోకి దూసుకెళ్లి ఇరుక్కుపోయింది. దాంతో కారు ముందు భాగం మొత్తం నుజ్జునుజ్జు అయింది. గాజువాక చెందిన 23 ఏళ్ళ ప్రేమ్ కుమార్, 25 ఏళ్ల స్వాతి, రెండేళ్ల చాము, 25 ఏళ్ల సునీల్ కుమార్ కారులోనే చనిపోయారు. కారు డ్రైవర్ ఖాదర్ పరిస్థితి విషమంగా ఉంది. అతడికి తిరుపతి రుయా ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.

## 20న వైఎస్సార్, విశాఖ జిల్లాల్లో సీఎం జగన్ పర్యటన

అమరావతి: ఎల్లుండి ఆదివారం వైఎస్సార్ జిల్లా, విశాఖపట్నం జిల్లాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించనున్నారు. ఉదయం 11 గంటలకు కడప చేరుకోనున్న సీఎం, అనంతరం పుష్పగిరి విట్రియో రెటీనా ఐ ఇన్స్టిట్యూట్ ప్రారంభోత్సవంలో పాల్గొనున్నారు. ఆ తర్వాత కడప రింగ్ రోడ్ జయరాజ్ గార్డెన్స్‌లో డిప్యూటీ సీఎం ఎస్‌బి. అంజాద్ బాషా కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించనున్నారు. అనంతరం తాడేపల్లి నివాసానికి చేరుకోనున్నారు. అదే రోజు సాయంత్రం 4.45 గంటలకు విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుని అక్కడి నుంచి నేవల్ ఎయిర్‌స్టేషన్, ఐఎన్ఎస్ డేగా వద్ద భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు స్వాగతం పలుకుతారు. ఆ తర్వాత రాత్రి 7 గంటలకు తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.

### అహ్మదాబాద్ పేలుళ్ల కేసులో..

## 38 మందికి మరణశిక్ష



అహ్మదాబాద్: 2008లో అహ్మదాబాద్‌లో జరిగిన బాంబు పేలుళ్ల కేసులో ఇవాళ ప్రత్యేక కోర్టు శిక్షను ఖరారు చేసింది. ఈ కేసులో ఉన్న 49 మంది దోషుల్లో 38 మందికి మరణశిక్షను విధించింది. సీరియల్ పేలుళ్ల కేసులో మరో 11 మంది దోషులకు యావజ్జీవ శిక్షను కోర్టు ఖరారు చేసింది. ఆ పేలుళ్ల ఘటనలో 56 మంది మృతిచెందారు. ఈ కేసులో మొత్తం 80 నిందితులను విచారించారు. యూఏపీఏతో పాటు ఐపీసీలోని 302 సెక్షన్ల కింద కేసును విచారించారు. ప్రత్యేక జడ్జి ఏఆర్ పటేల్ ఈ కేసులో తీర్పును వెలువరించారు. పేలుళ్లలో చనిపోయిన బాధిత కుటుంబాలకు లక్ష పరిహారం ఇవ్వాలని కోర్టు తెలిపింది. గాయపడ్డ వారికి 50 వేలు, స్వల్ప గాయాలైనవారికి 25వేలు ఇవ్వనున్నారు. ఆయుధ చట్టంలో దోషిగా తేలిన ఉస్మాన్ అగర్‌బత్తీవాలాకు అదనంగా మరో ఏడాది శిక్షను విధించారు.

### వివేకా లేకపోవడం

## వైసీపీకి పెద్ద ఎదురుదెబ్బ: సజ్జల



అమరావతి: మాజీమంత్రి వివేకానందరెడ్డి లేకపోవడం వైసీపీకి పెద్ద ఎదురుదెబ్బ అని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వివేకా హత్య కేసులో సాక్ష్యాలు తారుమారు చేశారని ఆరోపణలు చేస్తున్నారని, గుండెపోటు అని చెప్పినంత మాత్రాన.. దర్యాప్తును ఎలా ప్రభావితం చేస్తాయని అన్నారు. రాజకీయ నేతలు ఆరోపణలు చేస్తే ఆధారాలుండాలన్నారు. సాక్ష్యాలను ఎవరూ తారుమారు చేయలేదని పేర్కొన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియడం లేదని తప్పుబట్టారు. ఇప్పటికీ వైఎస్సార్ మృతిపై అనుమానాలున్నాయని సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు.



### జాతీయ దేవాలయంగా అయోధ్య రామాలయం : యోగి

లక్నో : అయోధ్యలో రామాలయం 2023నాటికి పూర్తవుతుందని, ఇది భారత దేశ జాతీయ దేవాలయం అవుతుందని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి, బీజేపీ నేత యోగి ఆదిత్యనాథ్ చెప్పారు. సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ పోటీ చేస్తున్న కర్హాల్ నియోజకవర్గంలో శుక్రవారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. సమాజ్‌వాదీ పార్టీకి కంచుకోటగా పేరు పొందిన (మిగతా 2లో..)

## అవినాష్‌రెడ్డికి టికెట్ ఇవ్వొద్దన్నందుకు వివేకాపై కక్షగట్టారు: చంద్రబాబు



అమరావతి: ఎంపీ అవినాష్‌రెడ్డికి టికెట్ ఇవ్వొద్దన్నందుకు మాజీమంత్రి వివేకానందరెడ్డిపై కక్షగట్టారని టీడీపీ అధినేత చంద్రబాబు ఆరోపించారు. మాజీమంత్రి పరిటాల రవి హంతకులను ఒక్కొక్కర్ని చంపేశారని తెలిపారు. సీఎం జగన్ నేరాలు, ఘోరాలు చేసన్తా హత్యారాజకీయాలు చేస్తే ఎలా..? అని ప్రశ్నించారు. రెండో రోజు టీడీపీ సర్పంచుల అవగాహన సదస్సులో చంద్రబాబు మాట్లాడుతూ చెత్త పన్నును వసూలు చేసేదిలేదని పంచాయతీల్లో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఫైనాన్స్ కమిషన్ నిధులు పంచాయతీలకు ఇవ్వకుంటే.. ఢిల్లీకి వెళ్లి ఫిర్యాదు చేయాలని, ఆ దిశగా కార్యాచరణ రూపొందిస్తామన్నారు. బాబాయిని చంపి టీడీపీ మీద విమర్శలు చేశారని దుయ్యబట్టారు. సర్పంచులను జగన్ ఉత్సవ విగ్రహాలుగా మారుస్తున్నారని దుయ్యబట్టారు. ఇళ్ల స్థలాల సేకరణలో భారీగా అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టి రైతుల మెడకు ఉరితాళ్లు వేస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
——డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
——డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

## పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి వార్తలు

### పార్స్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కోఆర్డినేటర్ గా కటికల రవికుమార్ నియామకం



గుంటూరు ఫిబ్రవరి 18 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికారం సమితి( పార్స్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోఆర్డినేటర్ గా కటికల రవికుమార్ నియమితులయ్యారు ఈ మేరకు పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ బహుజన కటికల రవికుమార్ స్టేట్ కోఆర్డినేటర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో అన్ని పార్లమెంట్, అసెంబ్లీ, జిల్లా, మండలాల్లో నాయకత్వాన్ని తయారు చేయాలని తద్వారా బహుజన రాజ్యాధికార ఆవశ్యకతను గుర్తించే విధంగా కృషి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిడబ్ల్యూసి మెంబర్ సీతామహాలక్ష్మి రవికుమార్ కు అభినందనలు తెలిపారు. కటికల రవికుమార్ నియామకం పట్ల పలువురు బహుజనులు హర్షం వ్యక్తం చేశారు.

### బద్వేల్ అసెంబ్లీ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా కత్తి బ్రహ్మయ్య నియామకం



బద్వేల్ ఫిబ్రవరి 18 ప్రజా పాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికారం సమితి బద్వేల్ అసెంబ్లీ విశ్రాంత సంఘం అధ్యక్షుడిగా కత్తి బ్రహ్మయ్య నియమితులయ్యారు . ఈ మేరకు బద్వేల్ అసెంబ్లీ నియోజకవర్గ పార్స్ కన్వీనర్ ముండ్లపాటి పిచ్చయ్య ఉత్తర్వులు జారీ చేశారు. కత్తి బ్రహ్మయ్య బద్వేల్ అసెంబ్లీ విశ్రాంత సంఘ అధ్యక్షులుగా రాష్ట్రంలో అన్ని పార్లమెంట్, అసెంబ్లీ, జిల్లా, మండలాల్లో నాయకత్వాన్ని తయారు చేయాలని తద్వారా బహుజన రాజ్యాధికార ఆవశ్యకతను గుర్తించే విధంగా కృషి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్స్ నేషనల్ కన్వీనర్ కటికల శివభాగ్యరావు బహుజన మరియు సిడబ్ల్యూసి మెంబర్ గూడూరు సీతామహాలక్ష్మి బ్రహ్మయ్య కు శుభాకాంక్షలు తెలిపారు. బ్రహ్మయ్య నియామకం పట్ల పలువురు బహుజనులు హర్షం వ్యక్తం చేశారు.

### పార్స్ కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్‌గా మట్టా నాగలక్ష్మి నియామకం



కొత్తపేట ఫిబ్రవరి 18 ప్రజా పాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గా నియమితులయ్యారు . ఈ మేరకు అసెంబ్లీ నియోజకవర్గ PARS ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కోఆర్డినేటర్ మట్టా వీరబాబు గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. మట్టా నాగలక్ష్మి అసెంబ్లీ కన్వీనర్ గా రాష్ట్రంలో అన్ని పార్లమెంట్, అసెంబ్లీ, జిల్లా, మండలాల్లో నాయకత్వాన్ని తయారు చేయాలని తద్వారా బహుజన రాజ్యాధికార ఆవశ్యకతను గుర్తించే విధంగా కృషి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్స్ నేషనల్ కన్వీనర్ కటికల శివ భాగ్య రావు బహుజన,పార్స్ సిడబ్ల్యూసి మెంబర్ గూడూరు సీతామహాలక్ష్మి మట్టా నాగలక్ష్మి కు శుభాకాంక్షలు తెలిపారు. నాగలక్ష్మి నియామకం పట్ల పలువురు బహుజనులు హర్షం వ్యక్తం చేశారు.

### భూమా అఖిలప్రియ అనుచరుడు లక్ష్మయ్య అరెస్ట్



హైదరాబాద్: ఏపీ మాజీ మంత్రి, టీడీపీ నేత భూమా అఖిలప్రియ అనుచరుడు లక్ష్మయ్య అరెస్ట్ అయ్యారు. హైదరాబాద్‌లో లక్ష్మయ్యను ఆళ్లగడ్డ పోలీసులు అరెస్ట్ చేశారు. 41ఏ నోటీస్ ఇవ్వకుండా అరెస్ట్ చేశారని లక్ష్మయ్య పోలీసులపై ఆరోపణలు చేశారు. లక్ష్మయ్యకు ఏదైనా జరిగితే ఆళ్లగడ్డ పోలీసులదే బాధ్యత అని లక్ష్మయ్య భార్య అన్నారు. ఈనెల 16న ఆళ్లగడ్డలోని కందుకూరులో ఓ స్థల వివాదంలో లక్ష్మయ్యపై కేసు నమోదైంది.

# గంపెడు ఆశలతో నేతలు..!

(మొదటి పేజీ తరువాయి)

కొత్త జిల్లాలపై నోటిఫికేషన్ వచ్చిన రోజునుంచే ఓఎస్డీల హోదాలో కొత్త జిల్లాలకు కలెక్టర్లు, ఎస్పీలు బాధ్యతలు నిర్వహించనున్నారు. కొత్తజిల్లాలతో పాటు మంత్రివర్గ పునర్వస్తీకరణతో కొత్తమంత్రులు కూడా కొలువుతీరనున్నారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. దీంతో మంత్రి పదవుల కోసం ఎమ్మెల్యేలు అధిష్టానం పెద్దలతో మంతనాలు జరుపుతున్నారు. తమకు అవకాశం కల్పించాలంటూ ఇప్పటికే జోరుగా పైరవీలు సాగిస్తున్నట్లు సమాచారం. ఈ సందర్భంలో ప్రకాశంజిల్లా నుంచి నలుగురు ఎమ్మెల్యేలు మంత్రి పదవులు ఆశిస్తున్నవారిలో ముందు వరుసలో ఉన్నారు. మరోవైపు మంత్రివర్గంలో మార్పులు చేసే సమయంలో ఇప్పుడున్న అందర్నీ తొలగించకపోవచ్చున్న చర్చ కూడా సాగుతోంది. సీనియర్లను అలాగే ఉంచి మిగిలిన వారిని మార్చేందుకు అవకాశం ఉందంటున్నారు. అలా కాకుండా మొత్తం వందశాతం మంత్రుల్ని మార్చే విధంగా నిర్ణయం తీసుకుంటే సీనియర్ మంత్రులకు ప్రాంతీయ అభివృద్ధి మండళ్ల పేరుతో వ్యవస్థలను ఊలేఏర్పాటు చేసి మూడు జిల్లాలకు ఒక అభివృద్ధి మండలి ఛైర్మన్‌గా నియమించే అవకాశాలు కూడా ఉన్నాయంటున్నారు. ఏది ఏమైనా కొత్తజిల్లాలు ఏర్పాటైతే తమకు మంత్రి పదవి లభిస్తుందన్న ఆశతో కొంతమంది ఎమ్మెల్యేలు తమ ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. అందుకు అనుగుణంగానే ప్రకాశంజిల్లాలో ఎంపీ నియోజకవర్గాల పరిధిలోని జిల్లాలతో ఏర్పడే రెండు జిల్లాలకు ఇద్దరు మంత్రులకు అవకాశం ఉండవచ్చని తెలుస్తోంది. ఈ లెక్కనా.. కొత్తగా ఒంగోలు కేంద్రంగా ఏర్పడే ప్రకాశంజిల్లా నుంచి ఒకరికి మంత్రి పదవి లభించనుంది. నూతన ప్రకాశంజిల్లాలో ఒంగోలు, సంతనూతలపాడు, దర్శి, గిద్దలూరు, ఎర్రగొండపాలెం, కనిగిరి, మార్కాపురం, కొండపి నియోజకర్గాలు ఉండనున్నాయి. ఒంగోలు, ఎర్రగొండపాలెం నియోజకవర్గాల నుంచి మంత్రి బాలినేని శ్రీనివాసులురెడ్డి, మంత్రి ఆదిమూలపు సురేష్‌లు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మంత్రివర్గ పునర్వస్తీకరణలో వీరిద్దరు మంత్రి పదవులు కోల్పోతే ఈ రెండు నియోజకవర్గాలను తప్పించి మిగిలిన ఆరు నియోజకవర్గాలనుంచి నలుగురు ఎమ్మెల్యేలు మంత్రి పదవులు ఆశిస్తున్నవారిలో ఉన్నారు. దర్శి నుంచి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్, గిద్దలూరు నుంచి ఎమ్మెల్యే అన్నా రాంబాబు, సంతనూతలపాడు నుంచి ఎమ్మెల్యే సుధాకర్‌బాబు, కందుకూరు నుంచి మాజీ మంత్రి, సిట్టింగ్ ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి మంత్రి పదవులు ఆశిస్తున్న వారిలో ఉన్నారు. ఇదిలావుంటే, కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డికి మంత్రి బాలినేనితో కొంత విబేధాలు ఉన్న మాట వాస్తవమే. ఈ కారణం చేత ఆయనకు మంత్రి పదవి వచ్చే అవకాశం లేదంటున్నారు జిల్లావాసులు. మరోవైపు దర్శి, గిద్దలూరు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలకు పార్టీలోనే వర్గపోరు తీవ్రంగా ఉంది. దీంతో వారికి మంత్రి పదవులు ఇస్తే ప్రత్యర్థులు తీవ్రంగా పరిగణించే అవకాశం ఉంది. ఇక, మిగిలిన సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్‌బాబుకు దళిత కోటాలో మంత్రి పదవి ఇవ్వాలంటే ఇటీవల ఆయనపై వెల్లువెత్తిన అవినీతి ఆరోపణలు అడ్డంకిగా మారాయంటున్నారు. మరి అందరూ అనర్హులైతే ఇక మిగిలింది ఎవరయ్యా అంటే మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి. . ఈయన ఫ్రెషర్ కావడంతో పాటు తండ్రి మార్కాపురం నుంచి గతంలో ఎమ్మెల్యేగా, సీనియర్ పొలిటిషియన్‌గా ఉన్నారు. పిట్టపోరు, పిట్టపోరు పిల్లి తీర్చిన చందంలా అందర్నీ పక్కన పెడితే మార్కాపురం ఎమ్మెల్యేకు మంత్రిగా అవకాశం దక్కే అవకాశాలు లేకపోలేదు. సీఎం జగన్ తీసుకునే నిర్ణయాలు కూడా అనూహ్యంగా ఉంటున్న నేపథ్యంలో ఈ విధంగా కూడా జరగవచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రకాశంజిల్లా నుంచి విడిపోయి బాపట్ల జిల్లాలో కలవనున్న మూడు నియోజకవర్గాలు చీరాల, అద్దంకి, పర్చూరు.. వీటిలో చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం ఇప్పటికే తెలుగుదేశం పార్టీకి గుడ్‌బై చెప్పి వైసీపీ ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతు ప్రకటించారు. అయితే ఆయన టెక్నికల్ కారణాలతో వైసీపీలో చేరకపోయినా ఆయనకు సీఎం వైఎస్ జగన్ మంత్రి పదవి ఇచ్చి సముచితంగా గౌరవిస్తారన్న అభిప్రాయాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. టీడీపీ అధినేత చంద్రబాబుకు సన్నిహితంగా మెలిగిన కరణం బలరాంకు టీడీపీ హయాంలో చంద్రబాబు అన్యాయం చేశారన్న విమర్శలు ఉన్నాయి. చంద్రబాబు, వైఎస్ఆర్‌కు సమకాలీకుడిగా ఉన్న కరణం బలరాం 40 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నా మంత్రి పదవి చేపట్టే అవకాశం రాలేదు. చంద్రబాబు కూడా కరణంను మంత్రి పదవికి దూరంగా ఉంచారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సియం వైఎస్ జగన్ బాపట్లజిల్లా పరిధిలోకి వచ్చే చీరాల నుంచి ఎమ్మెల్యే కరణం బలరాంకు మంత్రి పదవి ఇచ్చి ఆయన జీవితకాల కలను నెరవేర్చే అవకాశం లేకపోలేదన్న చర్చ కూడా నడుస్తోంది. ఇదే జరిగితే ప్రకాశంజిల్లాలో కమ్మ సామాజిక వర్గానికి పట్టున్న ప్రాంతాల్లో వైసిపికి సానుకూల వాతావరణం ఏర్పడే అవకాశాలు ఉంటాయన్న వాదనలు కూడా వినిపిస్తున్నాయి%౫% మరి ఇవన్నీ ఒక కొలిక్కి రావాలంటే వచ్చే ఉగాది వరకు ఆగాల్సిందే..

# ప్రజా సమస్యలపై సమరం సాగించాలి



ఒంగోలు : వైసిపి పాలనలో ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, ప్రజా సమస్యలపై తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగాలు పోరాటం సాగించాలని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ వాణిజ్య విభాగం నూతన కమిటీని 35 మందితో ప్రకటించారు. ఈ సందరేగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై క్షేత్రస్థాయిలో పోరాటాలు నిర్వహించాలన్నారు. ప్రజలకు ఆయా సంఘాలు అండగా నిలబడి వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందన్నారు. అభివృద్ధికి నోచుకోక అనేక సమస్యలు విలయతాండవం చేస్తున్నాయన్నారు. గ్రామాల్లో రోడ్లు ,డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేదన్నారు. రైతులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వారిని ఆదుకోవడంలో విఫలమైందని అన్నారు. అన్నదాతలు పంటలు పండిస్తేనే వ్యాపారులు ,అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉంటారని పేర్కొన్నారు. రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. రైతుల సమస్యలపై పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు.

– అధ్యక్షులు కార్యదర్శులు గా... బాపట్ల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులుగా పర్చూరు నియోజకవర్గానికి చెందిన కొండ్రగుంట శ్రీహరి,ప్రధాన కార్యదర్శి గా రేపల్లె నియోజకవర్గానికి చెందిన ఆలపాటి వేణు గోపాల్ లను నియమించినట్లు బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. మొత్తం 35 మందితో పార్లమెంట్ కమిటీని నియమించామని ఏలూరి వెల్లడించారు.

– ఉపాధ్యక్షులుగా ...అద్దంకి పోలిశెట్టి రమేష్ బాబు, సంతనూతలపాడు కందిమల్ల గంగా రావు,వేమూరు మద్దుల గోవిందరాజులు.

– అధికార ప్రతినిధులుగా..పర్చూరు నల్లగొర్ల శ్రీ రాములు, అద్దంకి ఏల్చూరి శ్రీనివాసరావు, చీరాల నూతికట్టు పూర? చంద్రరావు, వేమూ రు గంగిశెట్టి శివ కోటేశ్వరరావు, రేపల్లె కాసాని శ్రీనివాసరావు, సంతనూతలపాడు మండవ గోపిచంద్, బాపట్ల మలిశెట్టి వెంకటేశ్వరరావు

– కార్యనిర్వాహక కార్యదర్శులుగా... పర్చూరు మోటుమర్రి రామసుబ్బారావు, అద్దంకి సాతులూరి బుజ్జిబాబు,చీరాల తులబందు సుధాకర్ ,వేమూరు తొడవర్తి శేఖర్, రేపల్లె తడికమళ్ళ బలరామశ్రీనివాస్, సంతనూతలపాడు శిఖికొల్లి ఉమా మహేశ్వరరావు,బాపట్ల పిట్టు కోటేశ్వరరావు

– కార్యదర్శులు గా... పర్చూరు గుర్రం శ్రీను, అద్దంకి తవ్వా సత్యనారాయణ, చీరాల సొగ శ్రీనివాసరావు, వేమూరు ఆలపాటివాసుదేవరావు ,రేపల్లె పొట్ట కిషోర్,సంతనూతలపాడు నెప్పల శివ కృష?,బాపట్ల సుఖవాసి శ్రీనివాసరావు

బాపట్ల పార్లమెంట్ నియోజక వర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా...బాపట్ల నియోజకవర్గానికి చెందిన ఇంజెటి జలారావు, మీడియా కో ఆర్డినేటర్ గా...చీరాల నియోజకవర్గానికి చెందిన మద్ది రాధాకృష? లను నియమించినట్లు తెలిపారు.

– నియోజకవర్గ అధ్యక్షులు... పర్చూరు నియోజకవర్గ అధ్యక్షుడిగా పర్చూరుకు చెందిన శ్రీ రామ సుబ్బారావు, యద్దనపూడి మండలానికి చెందిన పత్తిపాటి వేణుబాబుల ను నియమించారు. చీరాల నియోజకవర్గ అధ్యక్షుడిగా పోతుగంటి రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి గా తవ్వా శ్రీనివాసరావు లను నియమించినట్లు తెలిపారు. అద్దంకి నియోజకవర్గ అధ్యక్షుడిగా గట్టుపల్లి రామారావు, రేపల్లె నియోజకవర్గ అధ్యక్షుడిగా అంకిశెట్టి శ్రీనివాసరావు, వేమూరు నియోజకవర్గ అధ్యక్షుడిగా పబ్బిశెట్టి సత్య కుమార్, సంతనూతలపాడు నియోజకవర్గ అధ్యక్షుడిగా నూకల సుబ్రమణ్యం, బాపట్ల నియోజకవర్గ అధ్యక్షుడిగా నాళం వెంకట సత్యానారాయణ లను నియమించామని, ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

## గోదావరి -కావేరీ నదుల అనుసంధానికి ముందడుగు..

(మొదటి పేజీ తరువాయి)

లింక్ చేయాలని ప్రతిపాదించింది. పోలవరం నుంచి తీసుకుంటే బొల్లాపల్లి దగ్గర అడిషనల్ స్టోరేజీకి అవకాశం ఉంటుందని చెప్పింది. ఇదిలావుంటే, తెలంగాణ మాత్రం మిగులు జలాల లభ్యతపై మరోసారి అధ్యయనం చేయాలని తేల్చి చెప్పింది. మిగులు జలాల లెక్క తేలిన తర్వాతనే తరలింపు చేపట్టాలని స్పష్టం చేసింది. నదుల అనుసంధానానికి విముఖం కాదని, తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలగకూడదని చెప్పారు అధికారులు.అనుసంధానంతో ప్రయోజనం పొందే తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల నుంచి పూర్తి మద్దతు వచ్చింది. తమ వాటాను తేల్చాలని కర్నాటక కోరింది. అనుసంధానంతో కర్నాటకకు పరోక్ష ప్రయోజనం కలగబోతోంది. గోదావరి మిగులు జలాలు కావేరికి చేరితే, కర్నాటక నుంచి దిగువకు విడుదల చేయాల్సిన నీటిని ఆ మేరకు నిలుపుకుని, వినియోగించుకునే అవకాశం ఆ రాష్ట్రానికి ఉంటుంది.ఇలా నదుల సంధానంపై విభిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఏకాభిప్రాయ సాధన కోసం ప్రయత్నిస్తోంది కేంద్రం. రానున్న రోజుల్లో రాష్ట్రాలతో మరిన్ని సమావేశాలు జరపబోతోంది. ఐదు రాష్ట్రాలు సహకరిస్తే కెన్–బెత్వా లింక్ తరహాలో గోదావరి–కావేరికి 90 శాతం నిధులు ఇచ్చే ఆలోచనలో ఉంది కేంద్రం. కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి పంకజ్ కుమార్, నదుల అనుసంధానం టాస్క్‌ఫోర్స్ చైర్మన్ వెదిరె శ్రీరాం నేతృత్వంలో ఈ భేటీకి జరిగింది. కర్నాటక, తమిళనాడు, పుదుచ్చేరి అధికారులతోపాటు ఏపి నుంచి స్పెషల్ చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి, నారాయణ రెడ్డి, తెలంగాణ నుంచి ఇంజనీర్లు సుబ్రహ్మణ్య ప్రసాద్, మోహన్ కుమార్ వెళ్లారు. మరోవైపు, జాతీయస్థాయిలో ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రాలు సానుకూల దృక్పథంతో ముందుకు రావాలని జలశక్తి శాఖ సలహాదారు వెదిరె శ్రీరామ్ చెప్పారు.

## జాతీయ దేవాలయంగా అయోధ్య రామాలయం : యోగి

(మొదటి పేజీ తరువాయి)

మయిన్‌పురిలో కర్హాల్ నియోజకవర్గం ఉంది. మయిన్‌పురిలోని అన్ని (4) శాసన సభ నియోజకవర్గాల్లోనూ బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కర్హాల్ నియోజకవర్గంలో సమాజ్‌వాదీ పార్టీ ఓడిపోతుందని, ఆ విషయాన్ని ఆ పార్టీ నేతలు ముందుగానే గ్రహించారని చెప్పారు. ఈ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కేంద్ర మంత్రి, బీజేపీ అభ్యర్థి ఎస్‌పీ సింగ్ బాఘెల్‌పై దాడి చేయడం పిరికిపంద చర్య అని మండిపడ్డారు. అయోధ్యలో దివ్యమైన రామాలయం నిర్మాణం 2023నాటికి పూర్తవుతుందని, ఇది భారత దేశ జాతీయ మందిరం అవుతుందని చెప్పారు. రాజకీయ నేతల దురహంకారాన్ని మార్చి 10 (ఎన్నికల ఫలితాలు వెలువడే రోజు) తర్వాత అంతం చేస్తానన్నారు. నాలుగేళ్ళ నుంచి దాక్కుని, ఎన్నికల సమయంలో బయటకు వచ్చిన నేతల కోసం బుల్డోజర్లను వాడతామని చెప్పారు.

## చంద్రబాబు ఒక్కరే గెలిస్తే చాలదు: మాజీ మంత్రి జవహర్



పశ్చిమగోదావరి: ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మాజీమంత్రి జవహర్ విమర్శలు గుప్పించారు. జగన్‌ను ప్రజలు నమ్మే స్థితిలో లేరని మాజీ మంత్రి జవహర్ అన్నారు. జగన్‌కు ఒక్క ఛాన్స్ కావాలంటే ఇచ్చామని.. ఆ ఒక్క ఛాన్స్ ఏమైందో చూశామని జవహర్ అన్నారు. సంస్థాగతంగా లోపాలతోనే మనం దెబ్బతిన్నామని జవహర్ పేర్కొన్నారు. ఇప్పటికైనా మనం మారాలని మాజీ మంత్రి జవహర్ స్పష్టం చేశారు. చంద్రబాబు ఒక్కరే గెలిస్తే చాలదని, పార్టీ అభ్యర్థులందరూ గెలిస్తేనే చంద్రబాబు సీఎం అవుతారని జవహర్ వెల్లడించారు.

# ఈతకోటలో నాదెండ్ల మనోహర్ కు ఘన స్వాగతం పలికిన జనసేన బీజేపీ నేతలు



రావులపాలెం (ప్రజాపాలన ప్రతినిధి) : తూర్పుగోదావరి జిల్లా ,రావులపాలెం పవన్ కళ్యాణ్ ఆశయాల సాధన కోసం పాటుపడుతున్న జన సైనికులు జన సేవకులు కోనసీమలో జనసేన పార్టీ పి ఏ సి చైర్మన్ నాదెండ్ల మనోహర్ పర్యటనలో భాగంగా రావులపాలెం మండలం ఈతకోటలో ఆయనకు ఘన స్వాగతం లభించింది ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కందుల లక్ష్మీ దుర్గేష్, కొత్తపేట నియోజకవర్గ బండారు శ్రీనివాస్ జిల్లా పార్టీ నేతలు శ్రేణులతో కలిసి స్వాగతం పలికారు. మత్స్యకారుల సమస్యలపై వారితో చర్చించేందుకు అమలాపురం పార్లమెంట్ పరిధిలోని గన్నవరం, రాజోలు అంతర్వేది పర్యటనలో భాగంగా శుక్రవారం నాడు మండలం పరిధిలోని ఈతకోట గ్రామం చేరుకున్న నాదెండ్ల మనోహర్ కు మిత్రపక్షమైన బీజేపీ నేత గంధ్రోతు వీరగోవిందరావు స్వగృహం వద్ద అమలాపురం పార్లమెంట్ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు నందం శ్రీలక్ష్మి బీజేపీ నేతలు మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికి దుశ్వాలను కప్పి విఘ్నేశ్వరుని చిత్రపటాన్ని ఆయనకు అందజేశారు జనసేన వీర మహిళా గంధ్రోతు అరుణ ఆధ్వర్యంలో జనసేన నేతకు హారతిని ఇచ్చారు. అనంతరం జనసేన పార్టీ గ్రామ నాయకులు యర్రంశెట్టి రాంమోహన్ రావు(రాము) ఇంటి వద్ద మండల పార్టీ అధ్యక్షుడు తోట స్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాదెండ్ల పలువురికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో జనసేన భారతీయ జనతా పార్టీ కూటమి రాష్ట్రములో అధికారంలోకి రావడం ఖాయమన్నారు 2024 విజయమే లక్ష్యంగా ఇరు పార్టీలు నాయకులు కలిసి కట్టుగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎం. ఆర్ శేఖర్,పాటెంశెట్టి నారాయచంద్ర, వితాని బాలకృష్ణ,పంతం నానాజీ, అత్తి సత్యనారాయణ,వై. శ్రీనివాస్,వీర మహిళలు గంటా స్వరావరాణి, వాకినేడి శేషాకుమారి, సంకర కృష్ణవేణి, ప్రియాం సౌజ్యన్య,సరోజ,పల్లవి, బొరుసు సీతారత్నం సుబ్రహ్మణ్యం, బండారు బాబీ,మల్లవరపు నాగబాబు,కొత్తపల్లి శ్రీనివాస్, తాళ్ల దేవిడ్,సూరపురెడ్డి సత్య, అంబటి కిషోర్,ఆర్ డి. ఎస్ ప్రసాద్, కంకటాల పవన్ మణికంఠ,జువ్వల యేసు, అంబటి మణికంఠ,తెలగరెడ్డి శరత్ పవన్,చిక్కం శివాజీ నాయుడు, అధిక సంఖ్యలో కొత్తపేట నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన జన సైనికులు జన సేవకులు తదితరులు పాల్గొన్నారు

## బడుగువానిలంకలో ఇల్లు దగ్ధం

**రెండు లక్షల ఆస్తినష్టం**
**నిరాశ్రయులైన కుటుంబసభ్యులు**



ఆలమూరు (ప్రజాపాలన ప్రతినిధి): ఆలమూరు మండలం బడుగువానిలంక లో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన అగ్నిప్రమాదంలో తాటాకు ఇళ్లు దగ్ధం కాగా రెండు లక్షల ఆస్తి నష్టం సంభవించినట్లు స్థానికులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం దుర్గా కాలనిలో నివాస ముంటున్న అన్యం సత్యనారాయణ, ఆదిలక్ష్మి దంపతులకు చెందిన తాటాకు ఇల్లు ఒక్కసారిగా చుట్టూ మంటలు వ్యాపించి క్షణాల్లో కాలి బూడిదవడంతో వారు కట్టుబట్టలతో బయటపడ్డారు. ఇంట్లో ఉన్న వంటపాత్రలతో పాటు దుస్తులు విద్యుత్ పరికరాలు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. వాటితో పాటు కొంత నగదు, బంగారు వస్తువులు కూడా కాలిబూడిదవడంతో వారు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. కాగా ఆ గ్రామానికి చెందిన యువకులు హుటాహుటిన చేరుకుని పక్క ఇళ్లకు మంటలు వ్యాపించకుండా చర్యలు చేపట్టారు. ప్రమాద సంఘటనను అధికారులకు తెలియజేశారు. ఈ ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. కట్టుబట్టలతో మిగిలిన కుటుంబాన్ని జనసైనికుడు పడాల అమ్మిరాజు తన మిత్ర బృందంతో సంఘటనా స్థలానికి చేరుకుని ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చి, సర్వం కోల్పోయిన ఈ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరారు.

## జనసేన పార్టీ కార్యాలయంలో సమావేశం



గుడివాడ : నెహ్రూచౌక్ సెంటర్లోని నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా నాయకుడు మత్తి వెంకటేశ్వరరావు, పార్టీ ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలస్థాయి, గ్రామస్థాయి కమిటీల ఏర్పాటుపై నాయకులు చర్చించారు. ప్రజల మద్దతుతో జనసేన పార్టీ రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదుగుతుందని వెంకటేశ్వరరావు తెలిపారు. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి కమిటీల ఏర్పాటుకు తమ నాయకుడు పవన్ కళ్యాణ్ నిర్ణయించారని, ఆ దిశగా సామాజిక సమతుల్యత పాటిస్తూ, యువతకు ప్రాధాన్యం ఇచ్చేలా రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు బూరగడ్డ శ్రీకాంత్ తెలియజేశారు.

## పలివెల గ్రామంలో.. పలువురు వైసీపీకి రాజీనామా.. టిడిపిలోనికి చేరిక



కొత్తపేట (ప్రజాపాలన ప్రతినిధి) :వైసిపి ప్రభుత్వ అరాచక పాలన పై విసుగుచెంది తెలుగుదేశం పార్టీకి ఆకర్షితులై పార్టీలో పలువురు వైసీపీ పార్టీకి చెందిన నేతలు శుక్రవారం చేరారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో భాగంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ వైసిపి అరాచక పాలన నచ్చక వారంతా తమ పార్టీలో చేరారన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో తమ పార్టీకి రోజురోజుకూ బలం పెరుగుతోందని అన్నారు. వైసిపి విధానాల పట్ల ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందన్నారు. మున్ముందు టిడిపిలోకి భారీగా వలసలు ఉంటాయని అన్నారు. కొత్తపేట మండలం పలివెల గ్రామం నుండి పార్టీలోకి చేరికలే రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ గెలుస్తుందని చెప్పడాకి సంకేతమని ఆయన అన్నారు. వైసిపి నుంచి టిడిపిలో చేరిన నేతలు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు పనిచేసేందుకు తామంతా ఉత్సాహంగా ఉన్నామన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.

తెలుగుదేశం పార్టీలోకి చేరినవారు

3సార్లు పలివెల పంచాయతీ మెంబర్ గా పనిచేసిన నల్లా శాంతరాజు, 2వ.సారి పలివెల పంచాయతీ మెంబర్ గా ఉన్న తరిట్ల ఆంజనేయులు మరియు నక్కా రాజు(చినపేట), తరిట్లసత్యనారాయణ(పూజారిపాలెం),తరిట్ల విజయ, తరిట్ల నాగేశ్వరరావు, పమ్మి శేషారావు, పమ్మి వీర్రాజు, సాదే వెంకటేశ్వరరావు, బుట్ట నవీన్, పమ్మి దుర్గారావు వీరితోపాటు మరో 50మంది తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాసరావు, చవల జగన్నాధం, సాదే శ్రీనివాసరావు, నల్లా రమణ, బెంజిబాబు, మోకా దొరబాబు, పల్లికొండ ముసేంద్రరావు, నక్కా ఏడుకొండలు, నక్కా వెంకటేశ్వరరావు, పల్లి రాము, మల్లవరపు బాబీ, ధరణాల చిన్నారి, చీకట్ల నరసింహమూర్తి, అంబటి నవీన్, యారకా సత్తిబాబు, షేక్ మస్తాన్, రాందాసు రాంబాబు మొదలగువారు పాల్గొన్నారు.

## సమాచార హక్కు న్యాయ సమన్వయ సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు



రాజమండ్రి (సిటీ) ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక తుళ్ళి పద్మావతి ఆఫీస్ లో శుక్రవారం సమాచార హక్కు సమన్వయ సంఘం సమావేశం కావూరి వరలక్ష్మి ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కోఆర్డినేటర్ స్టాలిన్ మాట్లాడుతూ ఈ సమాచార హక్కు చట్టం కోసం మనమందరం కలిసికట్టుగా పనిచేయాలని ఈ చట్టం యొక్క విధివిధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రశ్నించే తత్వం అందరిలో రావాలని అన్నారు. అనంతరం సంస్థ వ్యవస్థాపకురాలు కావూరి వరలక్ష్మి మాట్లాడుతూ ఈ సమాచార అ హక్కు చట్టం గురించి చాలామందికి తెలియనందున దీనిని మనం అందరం కలిసి సమాజంలోకి తీసుకువెళ్లాలని అన్యాయాన్ని ఎదుర్కొని ప్రశ్నించే తత్వం అందరిలో రావాలని ఆమె అన్నారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులుగా ఎలక పల్లి రాజేశ్వరరావు,కార్యదర్శిగా కుడెల్లి రత్న కిషోర్, పలువురు సభ్యులను డివిజన్ నాయకులుగాను, మండల నాయకులుగాను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతనంగా ఎన్నికైన సభ్యులు రాష్ట్ర నాయకులను పూలతో బొకేలతో శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని మండల స్థాయి నుండి సభ్యులు, స్థానికంగా ఉండే లాయర్లు, పెద్దలు పాల్గొన్నారు.

## దళితులకు రక్షణ లేదు



పామర్రు, ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి18: ముఖ్యమంత్రి జగన్ నిరంకుశ పాలనలో దళితులకు రక్షణ లేకుండా పోయింది. కృష్ణాజిల్లా, గుడివాడలోని ఓ థియేటర్ కు అనుమతులు ఇవ్వలేదని మంత్రి కొడాలి నాని,ఎంపీ బాలశౌరి సమక్షంలోనే తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావు గారిపై వైసిపి నేత దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. నాడు డాక్టర్. సుధాకర్ పై వేధింపుల నుండి నేడు తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావు పై దాడి వరకూ దళితుల పై వైసిపి దమనకాండ కొనసాగుతూనే ఉంది. తహసీల్దార్ పై దాడికి పాల్పడిన మంత్రి అనుచరుడు పద్మా రెడ్డి ని తక్షణమే అరెస్ట్ చేసి శిక్షించాలి అని లేనిపక్షంలో ధళిత సంఘాలతో కలిసి ధర్నా కార్యక్రమాలు చేపటతాం అని పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వర్ల కుమార్ రాజా డిమాండ్ చేస్తున్నారు.

## నియోజకవర్గ టీడీపీ కార్యాలయానికి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి, ఫిబ్రవరి18: గుడివాడ పట్టణం గౌరీ శంకర పురంలోని ఓల్డ్ విజయ బ్యాంక్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన నియోజకవర్గ టీడీపీ కార్యాలయానికి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలతో పార్టీ నాయకులు ఘన నివాళులర్పించారు. పార్టీ కార్యకర్తలకు, ప్రజానీకానికి పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండే విధంగా విశాలమైన ప్రాంగణంలో టిడిపి కార్యాలయాన్ని ఏర్పాటు చేశామని రావి వెంకటేశ్వరరావు తెలిపారు. పార్టీ కార్యాలయ ప్రారంభ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## స్నేహం కోసం గన్నవరం ఎమ్మెల్యే వంశీ



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి18: ఆయనో ఎమ్మెల్యే..16 సంవత్సరాలుగా రాజకీయాల్లో తిరుగులేని ప్రజా నాయకుడుగా తీరిక లేకుండా ఉన్నారు.. అతనో సామాన్యుడు..అతడి రెక్కల కష్టం మీదే కుటుంబం ఆధారపడి ఉంది.. కానీ వారిరువురూ ప్రాణ స్నేహితులు. కలిసి చదువుకునే సమయంలో ఏర్పడిన వీరి స్నేహ బంధం ఇప్పటికీ శ్రీకృష్ణుడు , కుచేలుడు మాదిరి కొనసాగుతుంది..వారిలో ఒకరు గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ కాగా మరొకరు ఆయన చిన్ననాటి మిత్రుడు మళ్లెం అంకులు తానెంత బిజీగా ఉన్నప్పటికీ స్నేహితుల యోగ క్షేమాల గురించి వంశీ ఆరా తీస్తూ, అవసరమైన సాయం చేస్తూనే ఉంటారు. ఆ క్రమంలోనే తన సహచర విద్యార్థిగా ఉండి, మంచి మిత్రుడిగా ఉన్న కుమార్తె మళ్లెం మానస చదువులో సత్తా చాటి ఎంబీబీఎస్ లో సీటు సాధించింది. ఆర్థికంగా స్నేహితుడి పరిస్థితి తెలిసిన వంశీ, నాలుగు సంవత్సరాలు ఎంబీబీఎస్ కు ఫీజులు కట్టారు. తండ్రి, ఎమ్మెల్యే ఇచ్చిన ప్రోత్సాహంతో బాగా చదివి, మంచి మార్కులతో ఉత్తీర్ణురాలవ్వడంతో పాటు, ఏలూరు ఆశ్రమం కళాశాలలో పీజీ సీటు సాధించింది. పీజీ పూర్తి చేయడానికి అవసరమైన ఖర్చులను తానే భరిస్తానంటూ వంశీ మరోసారి తన ఉదారతను , స్నేహితుడి పట్ల తన అభిమానాన్ని చాటుకున్నారు. పీజీలో గోల్డ్ మెడలిస్ట్ అయిన వంశీ చిన్నప్పట్నుంచి చదువులో టాప్. అయితే చదువుకునే సమయంలో ఆర్థికంగా కొంత ఇబ్బందులు ఎదుర్కొన్న ఆయన, ప్రతిభ గల పేద విద్యార్థులు డబ్బులేక ఇబ్బందులు పడకూడదనే సంకల్పంతో 2006 నుంచి ఇప్పటివరకు గన్నవరం నియోజకవర్గంలోని వేల మంది విద్యార్థులకు కోట్లాది రూపాయలు సాయం చేసారు. తననే నమ్ముకున్న ప్రజలకైనా, స్నేహితుల్ని అయినా ప్రాణపదంగా భావించే ఆయన చిన్ననాటి స్నేహితుడి కుమార్తె ఉన్నత విద్యాభ్యాసానికి అందిస్తున్న చేయూత, చూపిస్తున్న శ్రద్ధ స్నేహ బంధం తనకు ఎంత విలువైందో , స్నేహితులకు ఏ విధంగా అండగా ఉంటారో చాటి చెపుతుంది.

## యువతిని మోసం చేసిన యువకుడు



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి18: గన్నవరం చెందిన చిట్టి పోతుల భూలక్ష్మి అనే యువతి అదే గ్రామానికి చెందిన బిట్రా సాయి సుమారు ఒక సంవత్సరం నుండి ప్రేమించుకుంటున్నారు తనకు కొంత కాలంగా శారీరకంగా వాడుకొని పెళ్లి చేసుకుంటానని అతను ఆమెతో చెప్పగా అతను చివరకు పెళ్లి చేసుకోనని నిరాకరించడంతో భూలక్ష్మి ఆత్మహత్య యత్నానికి పాల్పడి ఇ ఒక ఆసుపత్రిలో చికిత్స పొంది కోలుకుంది ఈ సంఘటన తెలుసుకున్న గన్నవరం పోలీసులు కేసు నమోదు చేశారు సుమారు ఐదు రోజులు గడుస్తున్నా పోలీసులు తనకు న్యాయం చేయడం లేదని బాధితురాలు ఆమె తల్లి కుమారి గన్నవరం పోలీస్ స్టేషన్ ముందు కూర్చొని ఆందోళనకు దిగారు తనకు న్యాయం చేయాలని తనకు సాయి తో పెళ్లి చేయించాలని బాధితురాలు మీడియాకు తెలిపింది.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB — SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన


సంపాదకీయం

శనివారం 19, ఫిబ్రవరి 2022

## ఆర్బీఐ 'పెట్టుబడి'పై పునరాలోచన

మనమూలధన ఖాతా గత మూడేళ్లుగా ప్రతికూలంగా ఉందని భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) వెల్లడించింది. ఈ భోగట్టా ప్రకారం మనదేశం నుంచి ఇతర దేశాలకు తరలిపోతున్న పెట్టుబడుల కంటే దేశంలోకి ప్రవహిస్తున్న పెట్టుబడులు తక్కువగా ఉన్నాయి. నిజానికి కరోనా సంక్షోభ నెలల్లో ఈ ప్రతికూల ఖాతా మరింత ఎక్కువగా ఉంది. అయితే, భారత్ నుంచి పెట్టుబడి పలాయనానికి కారణం కరోనా అనేది సరైన వివరణ కాదు. ఎందుకంటే అదే నెలల్లో ఇతర దేశాలు కూడా మనదేశం మాదిరిగానే కరోనా ఉపద్రవంతో భారీగా నష్టపోయాయి. కరోనా బాధిత భారత్ నుంచి కరోనా పీడిత మరో దేశానికి పెట్టుబడి వెళ్లిపోవడం కరోనా విలయం వల్లే జరిగిందనడం సబబు కాదు. పెట్టుబడి పలాయనాన్ని నిరోధించేందుకు పటిష్ఠ విధానాలను ఆర్బీఐ రూపొందించవలసి ఉంది. ఆర్జనపరుడు చనిపోయినప్పుడు కుటుంబ ఆర్థిక స్థితిగతులు ఒడిదుడుకులకు లోనైన విధంగానే పెట్టుబడి పలాయనం దేశాన్ని ఆర్థికంగా కుదేలు పరుస్తుంది. భారత్ నుంచి విదేశాలకు, విదేశాల నుంచి భారత్‌కు పెట్టుబడి స్వేచ్ఛా చలనాన్ని అనుమతించాలనేది ఆర్బీఐ విధానం. ఆర్బీఐ కమిటీ ఒకటి ఆ విధానానికి మద్దతుగా నాలుగు వాదనలు చేసింది. పెట్టుబడి స్వేచ్ఛాగమనం వల్ల దేశంలో పెట్టుబడి లభ్యత పెరుగుతుందనేది మొదటి వాదన. భారత్‌లో మదుపు చేసేందుకు విదేశీ మదుపుదారులను ఆ అనుమతి ప్రోత్సహిస్తుంది. అయితే ఈ వాదన, వాస్తవానికి విరుద్ధంగా ఉంది. గత మూడేళ్లుగా దేశ మూలధన ఖాతా ప్రతికూలంగా ఉన్నట్టు ఆర్బీఐ సమాచారమే స్పష్టం చేసింది. పెట్టుబడి స్వేచ్ఛా చలనం దేశం నుంచి బయటకు పోయేందుకు తోడ్పడుతున్నట్టుగా విదేశాల నుంచి దేశంలోకి పెట్టుబడి ప్రవహించేందుకు దోహదం చేయడం లేదు. పెట్టుబడి ఖర్చులను తగ్గిస్తుందనేది రెండో వాదన. ఇది కూడా సరికాదు. ఇతర దేశాలకు తరలిపోవడం వల్ల దేశంలో పెట్టుబడి లభ్యత తగ్గిపోతుంది. తత్ఫలితంగా పెట్టుబడి ఖర్చు పెరుగుతుందే గానీ తగ్గనే తగ్గదు. భారతీయ కంపెనీలు విదేశాలలో రుణాలు తీసుకుని స్వదేశంలో మదుపు చేయవచ్చనేది మూడో వాదన. ఇది సబబైన వాదనే అయినా కూడా అనేక మినహాయింపులు ఉన్నాయి. పెట్టుబడి స్వేచ్ఛా చలనం భారతీయ మదుపుదారులు తమ ఇన్వెస్ట్‌మెంట్ పోర్ట్‌ఫోలియో (ఒక కంపెనీ, ముఖ్యంగా ఆర్థిక కారణాల దృష్ట్యా ఇతర కంపెనీలలో పెట్టిన పెట్టుబడి)ను వైవిధ్యీకరించేందుకు సహాయపడుతుందనేది నాలుగో వాదన. భారతీయ మదుపుదారులు ప్రస్తుతం స్వదేశంలోనే ఆస్తులు, షేర్ మార్కెట్‌లో మదుపు చేస్తున్నారు. పెట్టుబడి స్వేచ్ఛా చలనాన్ని అనుమతించడం వల్ల మన మదుపుదారులు న్యూయార్క్‌లో ఆస్తులు సమకూర్చుకునేందుకు లేదా న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో వాటాల కొనుగోలు చేసేందుకు వీలవుతుంది. ఇది సరైన లబ్ధే, సందేహం లేదు. అయితే ఈ ప్రయోజనాన్ని సమాజంలోని సంపన్న వర్గాలు మాత్రమే పొందగలుగుతాయి. పెట్టుబడి ఇతర దేశాలకు తరలిపోవడం వల్ల కుబేరులు మాత్రమే లబ్ధి పొందుతారు గానీ దేశానికి ఎటువంటి మేలు జరగదు. ఆర్బీఐ కమిటీ నాలుగు వాదనలూ దేశ ఆర్థిక వ్యవస్థ పెరుగుదలకు దోహదం చేసేవి కావు. ఈ సందర్భంగా ఒక విషయాన్ని తప్పక చెప్పవలసి ఉంది. కరోనా మహమ్మారి లాంటి సంక్షోభ సమయంలో పెట్టుబడి స్వేచ్ఛా చలనంపై ఆంక్షలు విధించే విషయాన్ని అభివృద్ధి చెందుతున్న దేశాలు పరిగణనలోకి తీసుకోవాలని 'అంతర్జాతీయ ద్రవ్యనిధి' సంస్థ సూచించింది. కొరియా, పెరూలు కరోనా కాలంలో పెట్టుబడి స్వేచ్ఛా చలనంపై ఆంక్షలు విధించడం ద్వారా విశేష లబ్ధి పొందాయని ఐఎమ్ఎఫ్ పేర్కొంది. పెట్టుబడి స్వేచ్ఛా చలనంపై ఆర్బీఐ ప్రస్తుతం అనుసరిస్తున్న విధానం వాస్తవానికి దాని సొంత సిఫారసులకే వ్యతిరేకంగా ఉన్నాయి. పెట్టుబడి స్వేచ్ఛా గమనాన్ని అనుమతించడంతో పాటు ద్రవ్యలోటును అదుపు చేయడం తప్పనిసరి అని ఆర్బీఐ కమిటీ పేర్కొంది. కరోనా విపత్తు ప్రారంభమైన తరువాత మన దేశ ద్రవ్యలోటు పెరిగిపోతున్న విషయం మనకు తెలుసు. ద్రవ్యలోటును నియంత్రించకుండా పెట్టుబడి స్వేచ్ఛా చలనాన్ని అనుమతించవద్దని ఆర్బీఐ ఒక పక్క నిర్దేశిస్తోందిబీ మరో పక్క 'సరళీకృత ప్రేషణ పథకం' (లిబరలైజ్డ్ రెమిటన్స్ స్కీమ్) కింద మదుపు చేసేందుకు భారతీయ పౌరులు విదేశాలకు పంపే డబ్బు పరిమితిని పెంచింది. అసలే ద్రవ్యలోటు పెరిగిపోతున్నప్పుడు ఇటువంటి వెసులుబాట్లు కల్పించడం వల్ల ద్రవ్యలోటు మరింతగా పెరిగిపోదా? అసలు మనదేశం నుంచి పెట్టుబడి పలాయనం ఎందుకు జరుగుతోంది? 'జర్నల్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ సోషల్ సైన్స్ ఇన్‌స్టిట్యూషన్స్'లో ప్రచురితమైన ఒక వ్యాసం అందుకు నాలుగు కారణాలను పేర్కొంది. అవి: (1) అవినీతి. దీనివల్ల భారత్‌లో వ్యాపార నిర్వహణా వ్యయాలు చాలా అధికంగా ఉంటున్నాయి. ఈ కారణంగా విదేశీ మదుపుదారులు మనదేశంలో మదుపు చేసేందుకు వెనుకాడుతున్నారు. (2) ప్రభుత్వ రుణభారం పెరుగుదల. దీనివల్ల ప్రభుత్వం మరింత ధనాన్ని అప్పుగా తీసుకోవలసివస్తుంది. ఈ విషయంలో ప్రభుత్వానికి సహాయపడేందుకు ఆర్బీఐ విధిగా సులభతర ధన విధానాన్ని అనుసరించవలసి ఉంది. ఆ విధానం ద్రవ్యోల్బణం పెరుగుదలకు, రూపాయి విలువ పతనానికి దారితీస్తుంది. దీంతో పెట్టుబడి విలువ తగ్గిపోయి మనదేశంలో మదుపు చేసిన విదేశీ మదుపుదారులు నష్టాలపాలయ్యే ప్రమాదముంది. (3) ప్రతికూల మూలధన ఖాతా. ఇది, పెట్టుబడి ఇతర దేశాలకు తరలిపోయేందుకు దారితీస్తుంది. తమ పెట్టుబడికి విలువ తగ్గిపోవడం వల్ల మదుపుదారులు ఒకరి తరువాత మరొకరు తమ పెట్టుబడిని ఉపసంహరించుకుంటారు. (4) స్వేచ్ఛా వాణిజ్య విధానాలు. మన ఆర్థిక వ్యవస్థలో సమర్థత కొరవడితే అంతర్జాతీయ విపణిలో మన ఉత్పత్తులకు గిరాకీ తగ్గిపోతుంది. తత్ఫలితంగా పెట్టుబడి పలాయనం అనివార్యమవుతుంది. పై నాలుగు కారణాలతో పాటు మరొక కారణం కూడా ఉందని నేను విశ్వసిస్తున్నాను. మన సమాజంలో నెలకొని ఉన్న సామాజిక అశాంతే ఆ ఐదో కారణమని నేను అభిప్రాయపడుతున్నాను. మనదేశంలో సామాజిక వాతావరణం చాలా ప్రతి కూలంగా పరిణమించింది. దీనివల్ల విదేశీ మదుపుదారులు మనదేశంలో మదుపు చేసేందుకు వెనుకాడుతున్నారు. పెట్టుబడి స్వేచ్ఛా చలనంపై ఆర్బీఐ, భారత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం పెట్టుబడి పలాయనానికి, మన ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేట్ల తగ్గుదలకు దారితీస్తోంది. ఈ వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని పెట్టుబడి స్వేచ్ఛా గమనాన్ని నియంత్రించాలి.

# యూపీ ఓటర్లు ఏం చెబుతున్నారు?



'భారతీయ జనతా పార్టీ ఓట్లను పవిత్ర గోవు నమిలేసింది' అని సమాజ్‌వాది పార్టీ సానుభూతివరుడు ఒకరు ఉప్పొంగిపోయాడు. అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ ఘోర పరాజయం పాలవుతుందని అతడు గట్టిగా అభిప్రాయపడ్డాడు. పక్షం రోజులుగా నేను ఉత్తరప్రదేశ్‌లో పర్యటిస్తున్నాను. సభలు, సమావేశాలు, ఉపన్యాసాలు, పత్రికా గోష్ఠులు – నిర్వర్తిస్తూనే, వీలు చిక్కించుకుని అపరిచితులతో ఎన్నికల వ్యవహారాలపై పిచ్చాపాటీ జరుపుతూ వస్తున్నాను. గతంలో నేను వృత్తిరీత్యా ఎన్నికల సర్వేలు నిర్వహించినవాణ్ణి కదా. కనుక ఇప్పుడు, ప్రజల మనోభావాలను తెలుసుకునే ప్రయత్నంలో భాగంగా అపరిచితులతో సంభాషణలు ఒక 'క్షేత్రీయ కార్యక్రమ'మే. 'మనసులో మాట'ను ఉన్నది ఉన్నట్లుగా సామాన్యులు గాక మరెవరు చెబుతారు? నా ఈ నిర్దిష్ట లక్ష్యపూరిత సంభాషణలు, శాంపిల్ సర్వేకు గానీ ఎగ్జిట్‌పోల్స్‌కు గానీ ప్రత్యామ్నాయం కాదు. అయినా అంతిమ ఫలితాన్ని నిర్ణయించడంలో ప్రభావితం చేస్తున్న అంశాలు ఏమిటో అర్థం చేసుకునేందుకు నేను ఉత్సాహంగా, శ్రద్ధాసక్తులతో సంభాషణలను కొనసాగిస్తూనే ఉన్నా. 'చిన్నాన్నా, నాకు టోకెన్ నంబర్ 272 వచ్చింది, నమ్మగలరా?' అని నా మిత్రుని కుమారుడు నాతో అన్నాడు. ప్రముఖ కార్మిక నేత, హింద్ మజ్దూర్ సభ నాయకుడు త్రిపాఠీజీ గృహంలో ఈ ప్రశ్న నాకు ఎదురయింది. కొవిడ్ రెండో ఉధృతి కాలంలో కాన్పూర్‌లో త్రిపాఠి కన్నుమూశారు. నోయిడాలో సాఫ్ట్‌వేర్ నిపుణుడుగా ఉద్యోగం చేస్తున్న అతని కుమారుడు, 2021 ఏప్రిల్ 25న తండ్రి అంత్యక్రియల సందర్భంగా ఎదురయిన అనుభవాలను వివరిస్తూ నన్ను ఈ విధంగా ప్రశ్నించాడు. ఆ రోజు కాన్పూర్‌లోని 14 ఘాట్లల్లో, ప్రతి ఒక్కదాని వద్ద 400 దాకా, మొత్తం మీద కనీసం 3000 నుంచి 4000 మందిని దహనం చేశారు. ఆ మరుసటి దినం ఉదయం వార్తాపత్రికలు కాన్పూర్‌లో క్రితం రోజు 40 కొవిడ్ మరణాలు మాత్రమే సంభవించాయని వెల్లడించాయి! ఆ దిగ్భ్రాంతి నుంచి త్రిపాఠి కుమారుడు ఇప్పటికీ తేరుకోలేదు. 'ఇక్కడ నాకు తెలిసిన ప్రతి కుటుంబమూ ఆ దుర్దినాలలో భయానక అనుభవాలకు లోనయింది. అయితే ఇప్పుడు ఈ ఎన్నికల సమయంలో ఎవరూ వాటి గురించి మాట్లాడడం లేదు. నాయకులను అడగవలసిన ప్రశ్నలను అడగడం లేదు' అని నా మిత్రుని కుమారుడు వాపోయాడు. అవును. పక్షం రోజులుగా నేను మాట్లాడిన వందలాది వ్యక్తులలో ఏ ఒక్కరు కూడా మరొకరు పురిగొల్పకుండా కొవిడ్ గురించి ప్రస్తావించలేదు. ఉత్తరప్రదేశ్‌లో కొవిడ్ మరణాలు హీనపక్షం ఐదు నుంచి పది లక్షల మధ్య ఉంటాయి. ఇంత ఘోరం చోటు చేసుకున్న ఏడాదిలోగానే ఎన్నికలు వచ్చినందున ఆ విషాదం రాజకీయ ప్రాధాన్యాన్ని సంతరించుకోవాలి. అయితే అలాంటిదేమీ లేదు. ప్రతిపక్షాలు సైతం ఆ విషయం ప్రస్తావించడమే లేదు. సరే, కొన్ని అప్రధాన అంశాలకు ఎన్నికల ప్రచారంలో అగ్ర ప్రాధాన్యం సమకూరేలా చేసేందుకు బీజేపీ సహజంగానే ఆరాటపడుతోంది. అయితే ఏ ఒక్కరూ కాశీ విశ్వనాథ్ ఆలయానికి సరికొత్త వెలుగు జిలుగులను వెలయించడం గురించి మాట్లాడడమే లేదు. అయోధ్య లేదా మథుర విషయంలో కూడా ప్రజల వైఖరి అదే విధంగా ఉంది.

విస్మయకర విషయాలూ తెలుసుకున్నాను. ఢిల్లీ పొరుగున ఉన్న దాదరికి ప్రయాణించాను. మార్గ మధ్యంలో యూపీలో వివిధ నిర్మిత, నిర్మాణాన్ని సగం పూర్తి చేసుకున్న పలు నగరాలను – (వీటన్నింటినీ నోయిడా అనే ఉమ్మడి అంత్యనామంతో పిలుస్తున్నారు)– చూశాను. చెప్పవచ్చిందేమిటంటే, ఈ ప్రాంతంలో ఒక సున్నిత అంశంపై భారతీయ జనతాపార్టీ ఆత్మరక్షణలో పడింది! కొన్ని నెలల క్రితం యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం రాజా మిహిర్ భోజ్ (గుర్జార్ రాజవంశానికి చెందిన క్రీ.శ. 9వ శతాబ్ది పరిపాలకుడు) శిలా విగ్రహం నెలకొల్పింది. అయితే విగ్రహ ఫలకంపై 'గుర్జార్' అనే పదం లేదు. మిహిర్ భోజ్‌కు జరిగిన ఈ గౌరవ హాని పట్ల ఆధిపత్య వర్గమైన గుర్జార్లు (లేదా గుజ్జర్లు) తీవ్ర మనస్తాపం చెందారు. తమ సామాజికవర్గ చారిత్రక ప్రముఖుడి పట్ల ఆదిత్యనాథ్ ప్రభుత్వం అమర్యాదకరంగా వ్యవహరించిందని ఆగ్రహించారు. యూపీ అసెంబ్లీ ఎన్నికల ప్రథమ దశలో ప్రభావశీల అంశాలలో ఇదీ ఒకటి. సమాజ్‌వాది పార్టీ మిత్రపక్షం రాష్ట్రీయ లోక్‌దళ్ అధినేత జయంత్ చౌదరి ఈ అంశాన్ని తమ పార్టీకి అనుకూలంగా మలుచుకున్నారు. జెవార్ విమానాశ్రయానికి గుర్జార్ రాజా మిహిర్ భోజ్ విమానాశ్రయంగా పునఃనామకరణం చేస్తామని జయంత్ ప్రకటించారు. పశ్చిమ యూపీలో ప్రతి ఒక్కరూ గూండాగిరీ గురించి మాట్లాడడం కద్దు. యోగి ప్రభుత్వ విజయాలలో గణనీయమైనది 'బెహెన్–బేటీయోంకి సురక్షా' (అక్కాచెల్లెళ్లు, కుమార్తెల భద్రత) అని బీజేపీ మద్దతుదారులు ప్రచారం చేస్తున్నారు. మరి సమాజ్‌వాది పార్టీ ప్రభుత్వ హయాంలో ఆడపడుచులకు అటువంటి రక్షణ కొరవడిందా? అవుననే సమాధానం వెన్వెంటనే వస్తుంది. మరింత నిశితంగా ప్రశ్నించాను. మీ ప్రాంతంలో మహిళలకు రక్షణ కొరవడిన సంఘటన ఏదైనా చోటు చేసుకుందా?– అని. ఎంతోమంది గుర్తు చేసుకోలేకపోయారు, సమాధానం చెప్పడంలో తడబడ్డారు. అయినప్పటికీ గూండాగిరీ ఒక పెద్ద సమస్యే, సందేహం లేదు. ఆదిత్యనాథ్ పాలనలో శాంతిభద్రతల పరిస్థితి బాగుపడిందనే మాట వినిపిస్తుంది కదూ. నిజానికి అదొక మృదూక్తి మాత్రమే. 'ముస్లింలను ఎక్కడ ఉంచాలో అక్కడ ఉంచారు' అనే విషయాన్ని గౌరవప్రదమైన భాషలో చెప్పడమే అది! 'శీతాకాలంలో పావురాలు ఒక ప్రదేశంలో నిశ్చలంగా ఉండిపోయినట్లుగా, ముస్లింలు గత ఐదు సంవత్సరాలుగా నిశ్చలంగా, నిష్క్రియాపరత్వంతో ఉండిపోయారు' అని పలువురు పేర్కొన్నారు. ఆ ఉపమానం నన్ను బాగా కదిలించివేసింది. తమ మనుగడకే క్లిష్ట పరిస్థితులు దాపురించినందువల్లే ముస్లింలు వర్తమానం పట్ల భయంతోనూ, భవిష్యత్తు పట్ల ఆశతోనూ అలా ఉండిపోయారని చెప్పక తప్పదు. ప్రచారం ఉధృతమవుతున్న కొద్దీ 'ముస్లింలను ఎక్కడ ఉంచాలో అక్కడ ఉంచామన్న' విషయాన్ని మరే అంశం కంటే కూడా ఎక్కువగా బీజేపీ ఉపయోగించుకుంటోంది. అయితే పశ్చిమ యూపీ నుంచి మధ్య యూపీకి ప్రయాణిస్తున్న కొద్దీ ఈ ప్రచారాంశం ప్రభావం అంతకంతకూ తగ్గిపోయిన వైనం కనిపించింది. ప్రతి ఒక్కరు ద్రవ్యోల్బణ ప్రభావాల గురించి చికాకు చూపారు. వంటగ్యాస్, పెట్రోల్ ధర పెరిగిపోవడం వారిని అమితంగా వేధిస్తోంది. అయితే ఈ ధరల పెరుగుదల ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే అంశం కాదు. ఎందుకని? ధరల పెరుగుదలకు మోదీ, యోగి బాధ్యులని నిందించిన ప్రతి ఇద్దరికీ విరుద్ధంగా దేశ ఆర్థికాభివృద్ధికి ధరల పెరుగుదల ఆవశ్యకమని వాదించిన వారు ఒక్కరైనా ఉన్నారు. నిరుద్యోగం గురించి మాట్లాడిన వృద్ధులు, మధ్య వయస్కులు 'అదొక సహజ యథార్థం' అని సరిపుచ్చగా ప్రభుత్వోద్యోగాలకు ఆరాటపడుతున్న విద్యావంతులు మాత్రం ఎన్ని ఖాళీలను భర్తీచేయవలసి ఉందో గడగడా చెప్పారు. ఉద్యోగ పరీక్షలు నిర్వహించడం లేదని, నిర్వహించినప్పుడు క్వశ్చన్ పేపర్స్ లీక్ అవుతున్నాయని, ఇంటర్వ్యూలకు ముందే ఎవరిని ఎంపిక చేయాలో నిర్ణయమైపోతున్నదని కూడా ఆక్రోశించారు. ప్రతి ఒక్కరూ కోటేదార్ (ప్రజా పంపిణీ వ్యవస్థ దుకాణ డీలర్) నుంచి తాము పొందుతున్న అదనపు నిత్యావసరాల లబ్ధి గురించి మాట్లాడారు. కొవిడ్ కాలంలో తమకు నిత్యావసరాల పంపిణీ సంతృప్తికరంగానూ, వివక్షా రహితంగానూ జరిగిందని అంగీకరించారు. ఈ ఉపకారం ఎన్నికలలో ఎలాంటి ప్రభావాన్ని చూపుతుందనేది స్పష్టంగా తెలియదు. యోగి ప్రభుత్వ సుపరిపాలనకు, మతరహిత ప్రవర్తనకు ఈ నిత్యావసరాల ఉదార పంపిణీయే తార్కాణమని బీజేపీ మద్దతుదారులు అంటున్నారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే నిత్యావసర సరుకులను అదనంగా పంపిణీ చేస్తున్నారని బీజేపీయేతరులు అంటున్నారు. మళ్లీ పవిత్ర గోమాత వద్దకు వద్దాం. మీరు ఏ రైతుతోనూ ఆవుల గురించిన, మరీ ముఖ్యంగా వాటి వల్ల తమ పంటలకు సంభవిస్తున్న నష్టం ప్రస్తావన రాకుండా ఐదు నిమిషాలు కూడా మాట్లాడలేరు. అవి తమకొక బెడదగా పరిణమించాయని, వాటి వల్ల తమ పంటలకు ఎనలేని నష్టం వాటిల్లుతున్నదని వాపోని రైతు ఒక్కడూ కనిపించడు. ఎంతో ఖర్చు పెట్టి పొలాల చుట్టూ ముళ్ళ కంచె వేయించినా, ఆకలిగొన్న ఆవులు, ఎద్దులు ఆ కంచె దూకి వస్తున్నాయని పలువురు రైతులు చెప్పారు. తమ పంటలను రక్షించుకోవడానికి శీతాకాలం రాత్రుళ్లలో కూడా పొలంలోని మంచెపైనే ఉండవలసివస్తున్నదని ఎంతోమంది లబలబలాడారు. ఈ పరిస్థితికి కారణమేమిటి? గో వధ నిషేధం. దీనికితోడు గోరక్షణ నిఘా బృందాల పుణ్యమా అని యూపీలో పశువుల క్రయవిక్రయాలు నిలిచిపోయాయి. పశువుల మార్కెట్లు మూతపడ్డాయి. ఎద్దులు, ముసలి గోవులను రైతులు పోషించలేకపోతున్నారు. గోశాలలు ఉన్నది –చాలవరకు కాగితాలపైనే. నిజంగా ఉన్నచోట కూడా అవి అవినీతికి నెలవులు మాత్రమే. బీజేపీ మద్దతుదారులు సైతం గోరక్షకులమని చెప్పుకోవడానికి సిగ్గుపడిపోతున్నారు. వందలాది ఆకలిగొన్న, పొగరుబోతు ఆవుల, ఎద్దుల బృందాలు గ్రామీణ యూపీ అంతటా ఇష్టారాజ్యంగా తిరుగుతున్నాయి. ఈ సమస్యకు పరిష్కారమేమిటి? గోశాలలోని పరిస్థితులను మెరుగుపరచడం, పశువుల వ్యాపారాన్ని అనుమతించడం, మాంస క్రయవిక్రయాలను పునరుద్ధరించడమే. యూపీ ఎన్నికల్లో పార్టీల జయాపజయాలను ప్రభావితం చేసే సమస్యేమిటి? 'ఇష్యూ కుచ్ హోతా నహీ హై. ఇష్యూ బనానే సె బన్తా హై' అన్నాడు ఒక గ్రామీణుడు. సమస్యలు వాటికవే ఉండవు. మీరు వాటిని ఎలా చూస్తారనే దానిపై అంతా ఆధారపడి ఉంటుంది. యూపీ ఎన్నికలను ప్రభావితం చేస్తున్న అంశాలను తెలుసుకోవడానికి మార్చి 10 వరకు వేచి ఉండాలని నిర్ణయించుకున్నాను. ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజు సాయంత్రం టీవీ చర్చలు ఎలా జరుగుతాయో ఊహించాను. ప్రజల తీర్పు సూచిస్తున్నదేమిటనే విషయంపై వాదప్రతివాదాలు జరుగుతాయి. నాకు మాత్రం ఒక వాక్యం స్ఫురించింది: 'మాండేట్ కుచ్ హోతా నహీ హై, మాండేట్ బనానే సె బన్తా హై'.

## ఎవరిదీ చరిత ?

ఎవరిదీ చరితా !
ఎవరిదీ భవితా ?
సాగుమట్టికి పట్టం గట్టిన
సాలుపోసిన చేతులెవరివి?
దుక్కి పశువుల కాలిముద్రల్లో
దు:ఖం మరచిన కన్నులెవరివి?

మూగచూపులను ముద్దుగ చూసే
రాగ భావాల ప్రేమలెవరివి?
సింధునగరిలో ఎద్దు కొమ్ములకు
ముద్దుపెట్టిన పెదవులెవరివి?

ఎర్రటి ఎండా.. నల్లని మేఘం
రాగం తీసిన చల్లని గాలి
మెరుపూ, ఉరుమూ సంరంభంలో
చినుకుల.. జల్లుల చిత్రపు నడక!
గలగల జలజల నవ్వులలోన
వేకువ వెన్నెల విత్తన శిశువు!
కిలకిల కిలకిల మొలకల నవ్వులు
మట్టికి వెలుతురు.. రైతుకు సంపద!

కత్తులెప్పుడూ దుక్కులు దున్నవు
అణచివేతలో మొక్కలు మొలవవు!
శాసనాలలో ఆకుపచ్చని
వాసనలెప్పుడూ పరిమళించవు!
నేలపొరలలో విరిసిన చరితిది
వేల తరాలు మురిసిన చరితిది!
హలాలు దున్నిన పొలాల చరిత
పొలాల పండిన పంటల చరిత!

మట్టిబెడ్డల్లో పుట్టిన అన్నం
కళ్లకు గట్టిన కథనం చరిత!
మారని చరిత మార్చని చరిత
పరిశీలిస్తే ప్రపంచ చరిత!

## అంతిమ సేవల్లో ..!

భుజాలపై శవాలు మోసిన
ఆ నలుగురికీ నమస్కరిస్తున్నా..!
రక్తం పంచుకు పుట్టిన వాళ్ళు,
వరసలు కలుపుకున్న బంధువులు,
చేతిలోన చెయ్యేసి వాగ్దానం చేసిన
ప్రాణ స్నేహితుల పరంపర
చివరికి ప్రాణభయంతో నేను సైతం,
కుచించుకు పోయిన చోట-
ఆకాశమంత విశాలమైన మనసుతో
అవనిపై అంతిమ సేవల్లో మునిగిన
ఆ నలుగురికీ సలాము చేస్తున్నా..!

పాశాలు అరచేత బట్టుకుని
చివరి చూపును, చిట్టచివరి స్నానాన్ని
నోచుకోని వాళ్ళు
తల్లీ తండ్రి, అన్నా తమ్ముడు, అక్కా చెల్లి
బతుకు బంధాలన్నీ క్షణంలో తెగిపోయి
అనాథలుగా మిగిలిన పార్థివ దేహాల్ని
స్వీయ చేతుల్తో స్పర్శించి, స్వయంగా
అలంకరించి
సరిహద్దు సైనికుడు తుపాకీ ఎత్తుకున్నట్టు
ఎంత గర్వంగా భుజానికెత్తుకుంటారో?
పంచభూతాల్లా మీకు
కులమతాల్లేవనటానికి
మీరు చేసే దహన, ఖనన సంస్కార
క్రియలే సాక్ష్యం
మేమున్నామంటూ మీరు రాక పొయ్యుంటే
నగరాలు, పల్లెలు ప్రత్యక్ష శ్మశానాలయ్యేవి
జీవనదుల తీరాల్లో ఇసుక దిబ్బలన్నీ
సమాధులై అవతరించేవి
కులం–మతం, కల–నిజం, పాలూ–
నీరని
నిరూపించిన మీకు హృదయ చాలనం
చేస్తున్నా!

# ఆంధ్రప్రదేశ్ లో రోడ్డు ప్రమాదా ల నివారణకురోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ సంస్థ బాగా పనిచేస్తుంది: కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ




గుంటూరు.ప్రజాపాలన :రాజ్యసభ సభ్యులు జి. వి. యల్ నరసింహారావు ద్వారా రాష్ట్ర రోడ్డు సేఫ్టీ యన్. జి ఓ అధ్యక్షులు ఆర్. కె. దుర్గ పద్మజ కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ని కలిసి వారి చేతులు మీదుగా "గుడ్ సమరటిన్" ప్రచార పాస్టర్ ను ఆవిష్కరణ విజయవాడ బిజెపి కార్యాలయంలో చేసారు. ఈ సందర్భంగా రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. కె. దుర్గ పద్మజ మాట్లాడుతూ మేము రాజ్యసభ సభ్యులు జి. వి. యల్. నరసింహరావు కి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "గుడ్ సమారిటన్" పథకం పై మా రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ తరుపున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లా ల ప్రాంతీయ కమిటీలు ద్వారా ప్రజల్లో అవగాహన స్వచ్ఛందముగా చేస్తున్నాము అని తెలుపగా వారు ఈ పథకం వివరాలు కోరిన మీదటే ఎక్కడైనా రోడ్డు ప్రమాదం జరిగిన సందర్భంలో ఆ ప్రమాదంలో గాయపడిన వారికి సత్వరమే వైద్యం కొరకు దగ్గర లో ఉన్న హాస్పిటల్ కి చేరవేసి, వారి ప్రాణాలు కాపాడినందుకు గాను ఐదువేల రూపాయలు నగదు మరియూ ప్రోత్సాహం కోసం ప్రశంసా పత్రాన్ని అందజేస్తారు అని దీనికి సంబంధించిన అన్ని జిల్లాల్లో కలెక్టర్ కార్యాలయం లో ప్రత్యేక బ్యాంక్ ఖాతాను తెరిచారు అని చెప్పిన మీదట వారు దీనిపై విస్తృతంగా ప్రచారం చెయాలి అని కోరారు. యిదే అంశంపై కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కి వివరించగా వారు ఆంధ్రప్రదేశ్ లో రోడ్డు ప్రమాదా ల నివారణకురోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ సంస్థ బాగా పనిచేస్తుంది అని వారి చేతులు మీదుగా గుడ్ సమారిటన్ పాస్టర్ ఆవిష్కరణ చేశారు. గన్నవరం విమానాశ్రయం లో నితిన్ గడ్కరీ కి స్వాగతం పలికిన రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. కె. దుర్గ పద్మజ, కృష్ణా జిల్లా ప్రాంతీయ అధ్యక్షులు బెతు రామమోహనారావు, అమలాపురం జిల్లా అధ్యక్షులు అరిగెల వెంకట రామారావు మరియూ రాష్ట్ర కమిటీ సభ్యులు కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, బంగారయ్య. ఈ సందర్భంగా కృష్ణ జిల్లా రోడ్డు సేఫ్టీ యన్ జి ఓ అధ్యక్షులు బెతు రామమోహనారావు మాట్లాడుతూ ఆజాది కా అమృత్ మహోత్సవం లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విస్తృతంగా రోడ్ల నిర్మాణం కి పూర్తి సహకారాన్ని అందిస్తున్న "రోడ్డు కరి – గడ్కరీ" గారికీ, మరియూ కృష్ణా జిల్లా రహదారి భద్రతా కమీటీ చైర్మన్ పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి కి యన్. జి. ఓ తరుపున స్వాగతం పలికారు.

## పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి



నర్సాపురం, ఫిబ్రవరి 18 (ప్రజాపాలన ప్రతినిధి) : వైద్యం చేయించుకోలేని పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరంలాంటిదని శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శుక్రవారం మొగల్తూరు గ్రామం కొండావారిపాలెంలో ఇటీవలకాలంలో అనారోగ్యానికి గురైన కొల్లాబత్తుల సౌధామణి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి నుండి మంజూరైన1లక్షా 25 వేల రూపాయల విలువగల చెక్కును శాసనసభ్యులు స్వయంగా వారి ఇంటికి వెళ్లి అందించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యానికి పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి జగన్ నిర్ణయాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. సుమారు రెండువేలకు పైగా వ్యాధులను ఆరోగ్యశ్రీలో చేర్చి పేదలకు వైద్యం అందిస్తున్నారని అన్నారు. కోవిడ్ విపత్కర పరిస్థితులలో కూడా ప్రజలను ఆర్థికంగా ఆదుకుంటున్నారని కరోనాను కూడా ఆరోగ్యశ్రీలో చేర్చి ఎంతోమంది పేదలను ఆదుకుంటున్నారని అన్నారు. ఆరోగ్యశ్రీలో మరిన్ని మార్పులు చేసి ప్రజలందరికీ మంచివైద్యం అందించే విధంగా వ్యూహారచన చేస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మొగల్తూరు మండల పార్టీ అధ్యక్షులు కర్రి ఏసుబాబు, మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, సర్పంచ్ పడవల సత్యనారాయణ, కుక్కల కృష్ణమోహన్, కోటిపల్లి దొరయ్య, బొడ్డుపల్లి సుబ్బా రావు, కుక్కల మణి పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో నాతి బుజ్జి



ఆత్రేయపురం (ప్రజాపాలన ప్రతినిధి) :ఆత్రేయపురం మండలం ఉచ్చిలి గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఎంపీడీఓ నాతి బుజ్జి మరియు ఎంఈఓ ప్రసాదరావు పరిశీలించారు. ఈ సందర్భంగా నాబార్డు నిధులతో నిర్మాణం లో ఉన్న ఉన్నత పాఠశాల భవనాల నిర్మాణాలను త్వరితంగా పూర్తి చేసి ,విద్యార్థులకు అందుబాటులోకి తీసుకుని రావాలని నిర్మాణదారులకు తెలిపారు. పాఠశాల లో అమలు జరుగుతున్న జగనన్న గోరుముద్ద పథకాన్ని పరిశీలించి, విద్యార్థులతో చర్చించారు.విద్యార్థులంతా తప్పనిసరిగా యూనిఫాం ధరించాలని అన్నారు..ఈ పరిశీలన లో గ్రామ సర్పంచి, ప్రదానోపాద్యాయులు జ్యోతి బసు, వాసుకి తదితరులు పాల్గొన్నారు

## గోడ పత్రికలు ఆవిష్కరణ



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి, ఫిబ్రవరి18: గుడివాడ పట్టణం విజయవాడ రోడ్డులోని ఏ ఎన్ ఆర్ కళాశాల వద్ద ఎస్ఎఫ్ఐ విద్యా పరిరక్షణ యాత్ర ప్రచార గోడపత్రికలను విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి సమరం ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న నూతన విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 18వ తేదీ నుండి మార్చి 5వ తేదీ వరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యా రంగ పరిరక్షణ యాత్ర నిర్వహిస్తున్నట్లు సమరం తెలియజేశారు. శ్రీకాకుళంలో మొదలై హిందూపురం వరకు జరిగే యాత్ర ఈనెల 25 గుడివాడలో ప్రవేశిస్తుందని, ఆ రోజు మధ్యాహ్నం పట్టణంలోని ఏఎన్నార్ కళాశాల, సాయంత్రం కేటీఆర్ మహిళా ఉమెన్స్ కళాశాల వద్ద బహిరంగ సభలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియచేశారు. విద్యార్థుల శ్రేయస్సు కోసం నిర్వహించే యాత్రలో విద్యార్థి లోకం పాల్గొని జయప్రదం చేయాలని సమరం విజ్ఞప్తి చేశారు.

## ప్రజా సేవకుడే కాదు.. మానవత్వం మూర్తీభవించిన మంచి మనిషి

**మానవత్వాన్ని చాటుకున్న నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి**

**రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తికి.. కారు ఆపి ప్రథమ చికత్స చేసిన డాక్టర్ గోపిరెడ్డి**



నరసరావుపేట.ప్రజాపాలన :నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు. రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తిని చూసి కారు దిగి వచ్చి.. ప్రథమ చికిత్స చేశారు. ఈ రోజు ఉదయం డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తాడేపల్లి లో సీఎం జగన్ మోహన్ రెడ్డి కార్యక్రమానికి వెళ్తున్న సమయంలో చిలకలూరిపేట రోడ్డు లో గల ఫ్లే ఓవర్ పై రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదంలో ఒక వ్యక్తి గాయపడ్డారు. అపస్మారక స్థితిలోకి వెళ్లిన అతడిని చూసిన శాసనసభ్యులు.. వెంటనే కారు దిగి వచ్చి... అతడికి ప్రథమ చికిత్స చేశారు. వెంటనే మరో వాహనంలో హాస్పిటల్ కు తరలించారు. సీఎం గారి కార్యక్రమానికి వెళ్తూ కూడా ప్రమాదానికి గురైన వ్యక్తిని చూసి స్పందించిన ఎమ్మెల్యే పట్టణ వాసులు ప్రశంసించారు. ఎమ్మెల్యే మాదిరిగానే ప్రజలు కూడా ప్రమాదాల్లో గాయపడిన వారికి తక్షణ ఆపన్న హస్తం అందిస్తే ఎంతో మందిని బతికించిన వారం అవుతాం.



## తక్కువ వడ్డీకే రుణాలు సదుపాయం: కాకతీయ మ్యూచువల్




పొన్నూరు ఫిబ్రవరి18( ప్రజా పాలన ప్రతినిధి) : ఎక్కువ వడ్డీ కిడిపాజిట్లు సేకరించి అతి తక్కువ వడ్డీకి ఖాళీ స్థలాలు ఇంటి నిర్మాణం బంగారంపై రుణాలు అందించేందుకు ది కాకతీయ మ్యూచువల్ ఎయిడెడ్ త్రిఫ్ట్ అండ్ క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ ముందుకు రావటం హర్షనీయమని పొన్నూరు చాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రెటరీ మరియు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కారుమూరి ప్రకాష్ పేర్కొన్నారు. పొన్నూరు పట్టణంలో సొసైటీ 8వ బ్రాంచ్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా కారుమూరి ప్రకాష్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ ఈ సొసైటీ ద్వారా చిరు వ్యాపారులకు తక్కువ వడ్డీతో రుణాలను మంజూరు చేయటం, డిపాజిట్లపై ఏడు శాతం వడ్డీ రేటు నందించడం, ఖాళీ స్థలాలు బంగారంపై తక్కువ వడ్డీకి రుణాలు అందించడం., సీనియర్ సిటిజన్లకు 8.5% వడ్డీ రేటు అందించడం వంటి సదవకాశాల ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కౌంటర్లను ప్రారంభించిన ది కాకతీయ కోపరేటివ్ సొసైటీ చైర్మన్ దావులూరి లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ రెండువేల సంవత్సరంలో ప్రారంభించి ఇప్పటికే తమ సొసైటీ ఎనిమిది బ్రాంచీలను ఏర్పాటు చేయడంతో పాటు గుంటూరులో తొమ్మిదో బ్రాంచిని ప్రారంభించబోతున్న మని తెలిపారు. ప్రజలకు మేలైన సేవలను అందించడం ద్వారా మరింత అందుబాటులోకి తెచ్చేందుకు తన వంతు కృషి చేస్తామని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ ను ప్రారంభించిన అల్లు పొన్నూరు బులియన్ మర్చంట్ గౌరవ అధ్యక్షులు షేక్ బాబు సాహెబ్ మాట్లాడుతూ పొన్నూరు కు ఇటువంటి సొసైటీ రావటం ఎంతో హర్షణీయమని అన్నారు. ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు పొందవచ్చని తమ వ్యాపారాలు అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో బ్యాంకు పాలకవర్గం వైస్ చైర్మన్ చంద్రమౌళిశ్వరరావు, డైరెక్టర్లు వేదాంత సుబ్రహ్మణ్యశాస్త్రి, షేక్ ఖలీల్ ,దావులూరి చక్రధర్, యడ్లపాటి రంగనాథ్, పాకలపాటి బ్రహ్మాచారులు, వి వి ఎస్ ప్రసాద్, అంబటి పోతురాజు, కటారి వాసు దేవ నాయుడు, బ్యాంకు సిబ్బంది, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన సమాజం నిర్మిద్దాం..: శాసనసభ్యులు అంబటి



సత్తెనపల్లి :ప్రజాపాలన : ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం కోసం వ్యర్థాల నిర్వహణ తప్పనిసరని శాసనసభ్యులు అంబటి రాంబాబు అన్నారు. శుక్రవారం 20 వ వార్డు కౌన్సిలర్ కూకుట్ల లక్ష్మీ ఆధ్వర్యంలోజరిగిన డస్ట్ బిన్ ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో ప్రతివార్డులోనూ వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. చెత్తను వేరుచేయడంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలన్నారు. చెత్త నుండి సంపద తయారు చేసేందుకు వ్యర్థాలను వేరు చేయటం నిరంతర ప్రక్రియ అన్నారు. గృహావసరాల తర్వాత వచ్చే వ్యర్థాలను పునర్వినియోగం ద్వారా సంపద, గ్యాస్, విద్యుత్ ..తయారు జరుగుతుందన్నారు. పొడి చెత్త నుంచి కూడా ఆదాయం సమకూరుతుందని ప్రజలు సహకరించాలని సూచించారు. కమిషనర్ కొలిమి షమ్మీ మాట్లాడుతూ పారిశుద్ధ్యం, స్వచ్ఛత, వ్యర్థాల పునర్వినియోగం పై శాసన సభ్యులు వారి స్థాయిలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న ఏకైక నియోజకవర్గం మనదేనన్నారు. ప్రజలు భాగస్వామ్యం అయితేనే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. . దాతల సహకారంతో శాసన సభ్యులు వారి ఆలోచనల మేరకు వీటిని అందిస్తున్నామని వివరించారు.అనంతరం వార్డు మహిళలకు రెండు రకాల డస్ట్ బిన్ లను పంపిణీ చేశారు.కార్యక్రమంలో వైస్ ఛైర్మన్లు షేక్ నాగూర్ మీరాన్, కోటేశ్వరరావు నాయక్, కౌన్సిలర్లు , కూకుట్ల శ్రీను ,నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీయర్లు, అన్ని వార్డుల ఇంచార్జీలు పాల్గొన్నారు.

## అధిక యూరియా వాడటం పంటలకు అనర్థం



పొన్నూరు ఫిబ్రవరి18( ప్రజా పాలన ప్రతినిధి) :మండల పరిధి దండమూడి గ్రామంలో శుక్రవారం పొన్నూరు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఫ్ టి సి డి డి ఎ శివ కుమారి, ఎఫ్ టి సి ఏ డి ఏ రత్నకుమారి తోపాటు స్థానిక వ్యవసాయ సంచాలకులు సిహెచ్. తిరుమల దేవి పాల్గొన్నారు. గ్రామం లోని మొక్కజొన్న పంటలను పరిశీలించి పురుగు ఉండటం పొలంలో అక్కడక్కడ మొక్కలు ముడుసుకుపోవటం గమనించారు. అనంతరం రైతులకు మొక్కజొన్న లో సస్యరక్షణ చర్యలు చేపట్టటం వివరించారు. అధికంగా యూరియా వినియోగించడం వలన భూసారం అగ్గి చీడపీడలు ఆశిస్తాయని సూచించారు. వివిధ తెగుళ్ల నివారణకు గాను మైక్రో న్యూట్రీయంట్ 5 గ్రాములు లీటర్ నీటికి పిచికారీ చేసి వెయ్యాలని తెలిపారు. అధికంగా ఎరువుల వాడకం తగ్గించి రైతులు సేంద్రియ వ్యవసాయం చేయాలని అలానే వివిధ వ్యవసాయ అంశాల పై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏవో ప్రసన్న , ఏఈఓ సురేష్ గోపి, వి ఏ ఏ ప్రవళిక, దండమూడి సర్పంచ్ వంశీ రెడ్డి, పొలంబడి రైతులు పాల్గొన్నారు.

## గొర్రెల పెంపకం దారులకు ఆర్థిక చేయూత: ఎమ్మెల్యే కిలారి




పొన్నూరు ఫిబ్రవరి18( ప్రజా పాలన ప్రతినిధి) :గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాలకు వారి జీవనోపాధి అభివృద్ధికై ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ వారి మెరుగైన జీవనోపాధి కొరకై రుణాలు అందజేస్తుందని పొన్నూరు శాసనసభ్యులు కిలారి రోశయ్య అన్నారు. పొన్నూరు మండలం గాయం వారి పాలెం గొర్రెల పెంపకం దారులకు సమగ్ర గొర్రెల అభివృద్ధి సంస్థ ద్వారా మంజూరైన 5 లక్షల రూపాయల ఋణం చెక్కును అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పశు, వ్యవసాయ ఇతర రంగాలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆర్థిక చేయూత తో పాటు బ్యాంకుల నుండి రుణ సహాయం పొందే విధంగా చర్యలు తీసుకున్నారని ఈ సందర్భంగా కిలారి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డొక్కు సీతారామరాజు, గొర్రెల సంఘం అధ్యక్షుడు నాలి వెంకటేశ్వరరావు, కొణతం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## మోకాళ్లపై వీఆర్ఏల నిరసన




నందిగామ ఫిబ్రవరి 18 ప్రజాపాలన ప్రతినిధి: ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న వీఆర్ఏల సమస్య లను పరిష్కరించాలని వినూత్నమైన రీతిలో మోకా ళ్ళపై నిరసన ప్రదర్శన చేశారుఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూరా ష్ట్రవ్యాప్తంగా వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని గత పది రోజుల నుండి రిలే నిరాహార దీక్షలు నిర్వహి స్తామన్నారుప్రభుత్వం వీఆర్ఏల సమస్యలు పరిష్క రించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనితక్ష ణమే వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని డిమాం డ్ చేశారురాబోయే రోజుల్లో ఈ సమస్య పరిష్కారం కాకపోతే రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు వెళ్తానని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే సైదులు కే శ్రీనివాస రావు జీ వరలక్ష్మి యం గురవయ్య వెంకటమ్మ కె.పౌల్ పాల్గొన్నారు

## నిశ్చితార్ధ వేడుకలు ఎమ్మెల్యే మొండితోక జగన్మోహ నరావు



నందిగామ ఫిబ్రవరి 18 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణం లోని శ్రీకరం కల్యాణ మండపంలో డాక్టర్ కాపా భాను ప్రసాద్ కుమార్తె నిశ్చితార్థ వేడుకలో స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు ముఖ్యఅతిథిగా విచ్చే సి నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్ష లు తెలిపారుఈ కార్యక్రమంలో స్థానిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఉదయభాను చొరవతో శరవేగంగా జరుగుతున్న పెండింగ్ రోడ్డు పనులు



జగ్గయ్యపేట ఫిబ్రవరి 18 ప్రజా పాలన ప్రతినిధి: జగ్గ య్యపేట మండలంషేర్ మహమ్మద్ పేట గ్రామం నుం చి రామచంద్రుని పేటకు వెళ్ళే రొడ్డు మార్గం సుమారు కిలోమీటరు సి సి రోడ్డు మంజూరు కావడం జరిగింది 1/2 కిలో మీటరు రోడ్డు పోయించడం జరిగింది, అ యితే నిధులు రాకపోవటం వలన మిగిలిన రోడ్డు ఆ గిపోవడం జరిగింది, గ్రామ పిల్లలు ప్రతి రోజు పాఠశా ల కు అదే మార్గం గుండా వెళ్ళాల్సి ఉంది, అయితే సంగం పూర్తి అయిన రొడ్డు లో ప్రతి రోజు పిల్లలు వె ళ్తూ ఇబ్బంది పడుతున్నారన్న విషయం తెలుసుకు న్న జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభు త్వ విప్.సామినేనిఉధయభాను వెంటనే ఆ రొడ్డు ప నులు పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చారు, ఆయన అదేశాలనుసారం రోడ్డు పనులను ప్రారంభించి హు టాహుటిన రొడ్డు పనులు షరవేగంగా పూర్తి చేయడం జరుగుతుంది.

## వైర్‌లెస్ నెక్‌బ్యాండ్ స్పీకర్లు, వైర్‌లెస్ ట్రాన్స్మిటర్‌లను లాంచ్ చేసిన సోనీ ఇండియా




విజయవాడ,ప్రజాపాలన: బెస్ట్ ఆడియో అనుభూతిని అందించే నిబద్ధతతో, సోనీ రెండు కొత్త వైర్?లెస్ నెక్?బ్యాండ్ స్పీకర్లు ఎస్ఆర్ఎస్-ఎన్బి10, ఎస్ఆర్ఎస్-ఎన్ఎస్7లను ఒక కొత్త సౌకర్యవంతమైన, స్మార్ట్ డిజైన్?లో ప్రకటించింది. కొత్త ఎస్ఆర్ఎస్-ఎన్బి10 అనేది రోజంతా పూర్తి సౌకర్యంగా మిమ్మల్ని కాన్ఫరెన్స్ కాల్స్ తీసుకోవడానికి, సంగీతం వినడానికి, అటూ ఇటూ నడవడానికి అనుమతిస్తుంది. డబ్ల్యుఎల్ఏ-ఎన్ఎస్7 వైర్?లెస్ ట్రాన్స్మిటర్?తో పాటు ఎస్ఆర్ఎస్-ఎన్ఎస్7, లీనం అయ్యే డాల్బీ అటామస్ ఎనేబుల్ చేయబడిన వ్యక్తిగత సినిమా సౌండ్ అనుభవాన్ని అందిస్తుంది , ఇది ఎస్ఆర్ఎస్-ఎన్ఎస్7తో వంటి అదే అనుభవాన్ని పొందడం కోసం డబ్ల్యుహెచ్-1000ఎక్స్ఎం3, డబ్ల్యుహెచ్-1000ఎక్స్ఎం4, డబ్ల్యుహెచ్-ఎక్స్బి700, డబ్ల్యుఐ-1000ఎక్స్ఎం2తో కూడా పనిచేస్తుంది.

## నందూరి వెంకట రమణ మృతి పార్టీకీ తీరని లోటు..

### నందూరి వెంకట రమణ పార్థివదేహానికి నివాళులర్పించిన జక్కంపూడి రాజా...



రాజమహేంద్రవరం: సిటీ ప్రజాపాలన ప్రతినిధి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బ్రాహ్మణ సంఘ పెద్దలు నందూరి వెంకట రమణ (కేబుల్ రమణ ) మరణ వార్త వినగానే నన్ను ఎంతో కలచివేసిందని రాజానగరం శాసన సభ్యులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు. రాజమహేద్రవరం సీతంపేట జమిందారు మెట్టపై స్వగృహం వద్ద ఆయన పార్ధీవ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.నందూరి వెంకటరమణ తో తమ కుటుంబానికి ఎన్నో ఏళ్ల అనుబంధం ఉందని అయిన మరణం మా కుటుంబానికి తీరని లోటున్నారు.ఏప్పుడు ఎదురైనా ఎంతో ఆప్యాయంగా అందర్నీ పలకరించే వారిని,నిరంతరం పార్టీ కోసం కష్టపడే మంచి మనిషిని మనం కోల్పోవడం దురదృష్టకరమన్నారు. నందూరి వెంకట రమణ పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని భగవంతుడిని కోరుకుంటున్నామని తెలిపారు.

## విజ్ఞాన్‌లో మెగా రక్తదాన శిబిరం



పొన్నూరు ఫిబ్రవరి18( ప్రజా పాలన ప్రతినిధి) :చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శుక్రవారం విద్యార్థులు మెగా రక్తదాన శిబిరం నిర్వహించారని వర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్ డాక్టర్ కేవీ క్రిష్ణకిషోర్ తెలిపారు. వర్సిటీలోని ఎన్ఎస్ఎస్ విభాగం వారు గుంటూరులోని నీడ్స్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో యూనివర్సిటీలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇంచార్జి వైస్ చాన్సలర్ డాక్టర్ కేవీ క్రిష్ణకిషోర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి రెండు సెకన్లకు ఎక్కడో ఓ చోట ఎవరో ఒకరికి రక్తం అవసరం అవుతూనే ఉన్నదని తెలిపారు. విద్యార్థులు తాము రక్తదానం చేయడంతోపాటు మిత్రులను కూడా ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని కోరారు. ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు మాట్లాడుతూ రక్తదానం చేశాక శరీరం తాను కోల్పోయిన రక్తాన్ని 48 గంటల్లోగా తిరిగి భర్తీ చేసుకుంటుందని వెల్లడించారు. రక్తాన్ని కృత్రిమంగా తయారుచేయలేమని, ఎవరైనా దానం చేస్తేనే లభిస్తుందని వెల్లడించారు. ప్రమాదాల సమయంలో బాధితులకు రక్తం అవసరం ఎంతో ఉంటుందని చెప్పారు. రక్తదానం వల్ల నేడు ఎంతో మందిని వైద్యులు బతికించగలుగుతున్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్స్ యూనివర్సిటీకి చెందిన 326 మంది విద్యార్థులు రక్తదానం చేశారు.

## ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన చేపట్టాలి



నరసాపురం, ఫిబ్రవరి 18 (ప్రజాపాలన ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకం అమలులో భాగంగా శుక్రవారం స్థానిక కోటవద్దపాలెంలోని 4 వ సచివాలయంలో మునిసిపల్ కమిషనర్ సిహెచ్ శ్రీనివాస్ హౌసింగ్ శాఖ అధికారులతో కలిసి లబ్దిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో 8వ వార్డు కౌన్సిలర్ బర్రి జయరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సిహెచ్ శ్రీనివాస్, కౌన్సిలర్ బర్రి జయరాజులు మాట్లాడుతూ నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమం ప్రతి పేదవాడికి ఒక వరంలాంటిదని అన్నారు. ఇల్లులేని ప్రతి పేదవాడి గుండెల్లో ముఖ్యమంత్రి జగన్ నిలిచిపోతారని అన్నారు. ప్రతి లబ్ధిదారుడు వారికి ఇచ్చిన స్థలములో ఇంటిని నిర్మించుకొనుటకు రుణ సదుపాయం కూడా అందిస్తుందని ఈ అవకాశాన్ని లబ్ధిదారులు వినియోగించుకొని త్వరితగతిన ఇళ్లను నిర్మించుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ కేసరి గంగరాజు, కావలి నాని, గృహనిర్మాణ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల సమస్యలపై స్పందించిన జిల్లా కలెక్టర్ సి.హరికిరణ్



పి గన్నవరం ప్రజా పాలన ప్రతినిధి :పి గన్నవరం మండలం నరేంద్రపురం గురుకుల పాఠశాలకు వెళ్లే రోడ్డు స్కూల్ ఆవరణలో నెలకొన్న తాగునీరు మరియువివిధ సమస్యలపై వర్షాకాలం రాకుండానే రోడ్లు వేయాలని పిల్లల సమస్యలు పరిష్కరించాలని మమత స్వచ్ఛంద సేవా సంఘం సభ్యులు కోరుకొండజాన్ మరికొంత మంది గ్రామస్థులు పత్రిక మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారాసమస్యలు తెలియజేయగా తూర్పుగోదావరిజిల్లా కలెక్టర్ సి.హరికిరణ్ స్పందించిపాఠశాలల సమస్యలు పరిశీలించి నివేదికపంపించాలనిపి. గన్నవరం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఐ.ఇ.కుమార్ కు ఆదేశాలు జారీచేశారని కుమార్ తెలియజేశారు ఈసందర్భంగా ఎంపిడివో కుమార్ పంచాయతీరాజ్ జె.ఇ.కె.వి.కృష్ణంరాజు పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను వారి అవసరాలను పాఠశాల ప్రిన్సిపల్ వి. నాగేశ్వరరావుని అడిగి తెలుసుకున్నారు ఎంపిడివో కుమార్ విద్యార్థులతో మాట్లాడుతూమీయొక్క సమస్యలురోడ్డు.తాగునీరు ఆర్వోప్లాంట్ ప్రహారీ గోడ నిర్మాణంవంటి సమస్యలపై జిల్లాకలెక్టర్ వారికి నివేదికను అందించి మీ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలియజేశారు విద్యార్థులందరూచక్కగా చదువుకుని.ప్రభుత్వం కల్పించేవసతులు వినియోగించుకోవాలని తెలియజేశారుఈ కార్యక్రమంలోగ్రామపెద్దలు బీరబాపూజీ వర్క్ఇన్స్పెక్టర్ నారాయణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అత్యంత ఆప్తుడిని కోల్పోయాం....

### నందూరి వెంకట రమణ మృతి వైస్సార్సీపీ పార్టీకీ తీరని లోటు..

### నందూరి వెంకట రమణ పార్థివదేహానికి నివాళులర్పించిన మార్గాని భరత్ ...



రాజమహేంద్రవరం సిటీ ప్రజా పాలన ప్రతినిధి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బ్రాహ్మణ సంఘ పెద్దలు నందూరి వెంకట రమణ గారు (కేబుల్ రమణ గారు) మరణ వార్త వినగానే నన్ను ఎంతో కలచివేసిందని రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు వైస్సార్సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్ శ్రీ మార్గాని భరత్ పేర్కొన్నారు.రాజమండ్రి సీతంపేట జమిందారు మెట్టపై స్వగృహం వద్ద ఆయన పార్ధీవ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నందూరి వెంకటరమణ తో మంచి అనుబంధం ఉందని అయిన మరణం వైస్సార్సీపీ కి తీరని లోటున్నారు. ఆప్యాయంగా అందర్నీ పలకరించే వారిని,నిరంతరం పార్టీ కోసం కష్టపడే మంచి మనిషిని మనం కోల్పోవడం దురదృష్టకరమన్నారు. నందూరి వెంకట రమణ పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని భగవంతుడిని కోరుకుంటున్నామని తెలిపారు.

## జిల్లా విభజన అభ్యంతరాలపై కలెక్టర్ను కలిసిన సిపిఐ జిల్లా బృందం



కాకినాడ: ప్రజాపాలన ప్రతినిధి :రాష్ట్ర ప్రభుత్వం తూర్పు గోదావరి జిల్లాను మూడు జిల్లాల గా చేయడం వాటిపై అభ్యంతరాలను సలహాలను భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం గురువారం జిల్లా కలెక్టర్ ను కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారు మాట్లాడుతూ మీరు ఇచ్చిన సూచనలు అభ్యంతరాలను రాష్ట్ర ప్రభుత్వానికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.అనంతరం జిల్లా కార్యదర్శి మధు మాట్లాడుతూ కోనసీమ ప్రజల చిరకాల వాంఛ అయినా కోనసీమ జిల్లాను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాగా నామకరణం చేయాలని ఆయన కోరారు. రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడలో కలపాలని ,మండపేట నియోజకవర్గాన్ని రాజమండ్రిలో కలపాలని మధు డిమాండ్ చేశారు.ఆలమూరు ,గోకవరం మండలాలను రాజమండ్రి జిల్లాలో కలపాలని మధు కోరారు .రంపచోడవరం నియోజకవర్గాన్ని పాడేరు జిల్లాలో కలపడం వల్ల గిరిజనులకు బహు దూరం అవుతుందని దీనివల్ల గిరిజన ప్రజలు ఇబ్బందులు పడతారని కావున రంపచోడవరం నియోజకవర్గంన్ని ప్రత్యేక జిల్లాగా చేయాలని మధు కోరారు .రంపచోడవరం జిల్లాను తక్కువ దూరం అవుతుందని రాజమండ్రిలో పొరపాటున కలగకూడదని ఎందుకంటే గిరిజనుల మీద గిరిజనేతరుల పెత్తనం ఉండకూడదని కాబట్టి రంపచోడవరం న్నీ జిల్లా గా చేయాలని మధు డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే సత్తిబాబు (అమలాపురం ),తోకల ప్రసాద్ (ఏ ఐ టి యు సి కార్మిక రంగం ),పి రాము (రామచంద్రపురం), జి లోవ రత్నం (కాకినాడ పార్లమెంటరీ )తదితరులు ఉన్నారు.

## ఎస్సీ ఎస్టీ పథకాలను ప్రభుత్వం వెంటనే పునరుద్ధ రించాలి :మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య




నందిగామ ఫిబ్రవరి 18 ప్రజాపాలన ప్రతినిధి: మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఆమె కార్యాల యంలో పత్రికా ముఖంగా మాట్లాడుతూఎస్సీ ఎస్టీ ల ఓట్లతో అధికారం లోకి వచ్చానని చెప్పుకొనే ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అదే ఎస్సీ ఎస్టీ లకు చెందిన 25 పథకాలను రద్దు చేసి వారిని వెన్నుపోటు పొడిచా డనిఎద్దేవాచేశారుస్వాతంత్ర్య వచ్చిన నాటి నుండి రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీల సంక్షేమ ఆర్థిక విద్యాభివృద్ధి కోసం అమలు చేస్తున్న దాదాపు 25 పథకాలను వై సిపి ప్రభుత్వం రద్దు చేసి ఆ డబ్బులను నవ రత్నాల కు మళ్లించి రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నా రన్నారు.ఈ పథకాలు అమలు కాకపోవడంవల్ల స్వ యం ఉపాధిలేక ఎస్సీ ఎస్టీ ఉపాధికోసం పక్క రాష్ట్రా లైన తెలంగాణ, తమిళనాడు వలస కూలీలుగా, పై చదువులు చదవలేక యువత జీవితాలను మధ్యలో నే ఆగిపోతున్నారన్నారు.తెలుగుదేశం ప్రభుత్వం అ ధికారంలో ఉన్నపుడు దేశంలోనే ఏ రాష్ట్రము చేయ నంతగా ఎస్సీ ఎస్టీ ల సంక్షేమానికి నిధులు కేటాయిం చి అభివృద్ధి చేసామన్నారుముఖ్యమంత్రి జగన్మోహ రెడ్డి రద్దు చేసిన అన్ని పథకాలను వెంటనే పునరు ద్ధరించాలని ఆమె ఈ సందర్భంగా డిమాండ్ చేసా రు.

## రూ.6 లక్షల విలువ కలిగిన వ్యవసాయ ఉత్పత్తులు నిలుపుదల



పొన్నూరు ఫిబ్రవరి18( ప్రజాపాలన ప్రతినిధి) :జిల్లా వ్యవసాయ అధికారుల ఆదేశాల మేరకు పొన్నూరు పట్టణంలో శుక్రవారం ఎరువులు, పురుగు మందుల షాపులను వ్యవసాయ అధికారులు తనిఖీ చేశారు. తనిఖీలలో ఏ డి ఏ సిహెచ్ తిరుమల దేవి , సహాయ సంచాలకులు అమల కుమారి, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలో లక్ష్మి నాగార్జున ఫెర్టిలైజర్స్ షాపు నందు సరైన పత్రాలు లేనందున ఎఫ్ ఎన్ సి కంపెనీకి చెందిన ఆరు లక్షల విలువైన ఉత్పత్తులను నిలుపుదల చేశారు. డీలర్లు తప్పనిసరిగా ఓ ఫారం ఐపీసీ లైసెన్సును కలిగి ఉండాలని అధికారులు సూచించారు. లైసెన్స్ తప్పనిసరిగా తీసుకుని క్రయ, విక్రయాలు జరపాలని లేనిచో ఉత్పత్తులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. అలానే ఎమ్మార్పీ ధరలకు ఎరువులు, పురుగు మందులు అమ్మకాలు జరపాలని షాపు ముందు ధరల పట్టిక ఏర్పాటు చేయడంతోపాటు తప్పనిసరిగా వినియోగదారులకు బిల్లు రసీదు ఇవ్వాలని సూచించారు. తనిఖీలలో ఏవో. సత్యానంద్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక మట్టి రవాణా అడ్డుకున్న గ్రామస్తులు అటుగా వెళ్తున్న నాదెండ్ల మనోహర్ వీరికి మద్దతు



పి గన్నవరం : ప్రజా పాలన ప్రతినిధి: పి.గన్నవరం మండలం యర్రం శెట్టి వారి పాలెం గ్రామం లో సుమారు పదహారు వందల మంది ప్రజలు నివసిస్తున్నారు. ప్రభుత్వం కల్పించిన %=ఔ% స్కీమ్ ద్వారా వచ్చేటటువంటి త్రాగునీరు గ్రామ ప్రజల అవసరాల నిమిత్తం సరిపడక గ్రామపంచాయతీ ఏర్పాటు చేసినటువంటి త్రాగునీటి పైప్ లైన్ నిర్వహణ పనులకు అక్రమ ఇసుక మట్టి రవాణా మూలంగా పనులకు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నారు. అక్రమ ఇసుక మట్టి రవాణాను యర్రంశెట్టి వారి పాలెం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో మహిళలు గ్రామ ప్రజలు అడ్డుకుని ధర్నా నిర్వహించారు. దీనిలో భాగంగా గతంలో మత్స్యకారులు బాగోగులు నిమిత్తం సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో మత్స్యకారుల సమస్యలు నిమిత్తం ఈతకోట, గన్నవరం మీదుగా సఖినేటిపల్లి వెళుతున్న జనసేన పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి నాదెండ్ల మనోహర్ గ్రామస్తులు ధర్నాకు మద్దతు పలికారు. గ్రామ ప్రజలు తన బాధను నాదెండ్ల కు విన్నవించుకున్నారు. కాలువ వంతెన శిథిలావస్థకు చేరుకుందని ఆ వంతెన మీదుగానే అక్రమ మట్టి ఇసుక టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు. ఈ వంతెన కనుక కూలిపోతే మాకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోతాయి అని, గతంలో మేము ఈ సమస్యను స్థానిక ఎస్సై,తహసీల్దార్లకు పలువురు అధికారులకు చెప్పిన ఎవరూ పట్టించుకోలేదని తమ ఆవేదనను వెలిబుచ్చారు. ఈ సమస్య నిమిత్తం నాదెండ్ల మాట్లాడుతూ ఈ సమస్యను మా జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ సహకారంతో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి నివేదిక అందజేస్తామని, సమస్య పరిష్కారం కాకపోతే మా జనసేన ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహిస్తామని గ్రామ ప్రజలకు భరోసా ఇచ్చారు.

## గురుకుల పాఠశాలను సందర్శించిన మాజీ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు నేలపూడి స్టాలిన్ బాబు



పి.గన్నవరం ప్రజా పాలన ప్రతినిధి.. నరేంద్రపురం గ్రామంలో ఉన్న గురుకుల పాఠశాలను సందర్శించిన మాజీ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు నేలపూడి స్టాలిన్ బాబు ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాల వ్యవస్థ సమున్నతమైనదని పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే విధంగా, దేశంలో మహోన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దే ఆశయంతో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వ్యవస్థ ఏర్పాటు చేయడమైనది అని కానీ నేడు గురుకుల పాఠశాలలు అల్లవరం సమనస, నరేంద్రపురం వంటి గ్రామలలో ఉన్న గురుకుల పాఠశాలలు విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని, మరీ ముఖ్యంగా నరేంద్రపురం గురుకుల పాఠశాల పరిస్థితి మరీ అధ్వానంగా ఉందని, వెళ్ళుటకు మార్గం సరిగాలేదని వర్షం వస్తే ఆ మార్గం వెంబడి వెళ్ళుటకు విద్యార్థులు అధ్యాపకులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని దుయ్య బట్టారు. ఇదే విషయమై గతంలో కలెక్టర్ హరికిరణ్ ను కలువగా ఆయన గురుకుల పాఠశాలకు ఏఏ మౌలిక వసతులు అవసరమో పాఠశాలలో మెరుగైన వసతులు ఉన్నాయా లేవా అని తెలుసుకొనుటకు ఒక బృందాన్ని పంపారు. గురుకుల పాఠశాలలో పిల్లలకు పడుకోవడానికి సరైన మంచాలు ఏర్పాటు చేయాలని, కనీసం నేలపై పరుపులు అయినా ఏర్పాటు చేయాలని,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం ను పునరుద్ధరించాలని అదేవిధంగా ఆర్ఓ ప్లాంట్ ను పునరుద్ధరించాలని, విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు, లేనిపక్షంలో గురుకుల పాఠశాల ల అభ్యుదయానికి తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తామని అన్నారు

## సిఎం పర్యటన ప్రాంతాలను పరిశీలించిన సబ్ కలెక్టర్



నరసాపురం, ఫిబ్రవరి 18 (ప్రజాపాలన ప్రతినిధి) : ఈనెల చివరి వారంలో ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి నరసాపురం నియోజకవర్గ పర్యటన ఖరారు కానున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాలను సబ్ కలెక్టర్ సి విష్ణుచరణ్ శుక్రవారం పరిశీలించారు. స్థానిక టైలర్ హై స్కూల్ గ్రౌండ్, వైఎన్ కళాశాల, లిఖితపూడి గ్రామం వద్ద ఏర్పాటు చేయనున్న హెలిప్యాడ్లను అధికారులతో కలిసి సబ్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కందుల బాజీ సత్యనారాయణ, ఆర్ %ఆ% బి, పంచాయతీ రాజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.






# రంకెలేస్తున్న ఒంగోలు గిత్తలు.. సై అంటున్న పొట్టేళ్లు..

నరసరావుపేట. ప్రజాపాలన :నరసరావుపేట కేంద్రంగా పల్నాడు జిల్లాను ప్రకటించిన సందర్భంగా జరుగుతున్న పల్నాటి సంబరాలు ఉత్సాహంగా సాగుతున్నాయి. శుక్రవారం నిర్వహించిన పొట్టేళ్ల పోటీలు ఆసక్తికరంగా కొనసాగాయి. పొట్టేళ్ల పోటీల

**ఉత్సాహంగా సాగుతున్న పల్నాటి సంబరాలు**

ప్రారంభానికి విచ్చేసిన గుంటూరు పశ్చిమ నియోజక వర్గ శాసనసభ్యులు మద్దాలి గిరిధర్, లక్కిరెడ్డి బాలిరెడ్డి కళాశాలల అధినేత డా. లక్కిరెడ్డి హనిమి రెడ్డి కి, కల్పతరువు చిట్స్ అధినేతల లంకా రఘురామిరెడ్డి కి.. శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఘన స్వాగతం పలికారు. జిల్లా క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన పోటీలను తిలకించేందుకు జనం భారీఎత్తున తరలివచ్చారు. మైదానం జనంతో కిక్కిరిసిపోయింది. జనం నుంచి కేరింతల నడుమ రెట్టించిన ఉత్సాహంతో పొట్టేళ్లు తలపడ్డాయి. లిరెండు పళ్ల విభాగంలో గెలుపొందిన ఎడ్ల జతల యజమానులకు బహుమతులు ప్రధానం చేశారు. లిమరోవైపు నిర్విరామంగా సాగుతున్న ఒంగోలు జాతి వృషభరాజాల బండ లాగుడు బల ప్రదర్శన పోటీలు ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. బండ లాగుతూ రంకేలేస్తున్న ఒంగోలు గిత్తలను చూసేందుకు చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి రైతు సోదరులు భారీగా తరలివచ్చారు.

## జిపి సవాంగ్ బదిలీ జగన్ వైఖరికి నిదర్శనమైతే,పోలీసుల విధులకు ఆటంకంగా తయారైన వైస్సార్సీపీ మంత్రి అప్పలరాజు ఎంపీ సురేష్




చిలకలూరిపేట:(ప్రజా పాలన)ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ గౌతమ్ సవాంగ్ బదిలీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏకపక్ష వైఖరికి నిదర్శనమైతే విశాఖలో మంత్రి అప్పలరాజు సిఐ పై తిట్లదండకం, విజయవాడలో ఎంపీ సురేష్ దౌర్జన్యం పోలీసుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసిన విషయం నవతరంపార్టీ తీవ్రంగా ఖండిస్తోందని జాతీయ అధ్యక్షుడు రావుసుబ్రహ్మణ్యం పాత్రికేయులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరుణాచల్ ప్రదేశ్ కు చెందిన గౌతమ్ సవాంగ్ డీజీపీ గా సేవలు అందించేందుకు అవకాశం ఉన్నప్పటికీ బదిలీ వేటు వేసింది వారికి పూర్తిగా సహకారాన్ని అందించకపోవడం వల్లనే అన్నారు.ఏపీపీఎస్సీ ఛైర్మన్ గా నియమించే విషయం లో కూడా స్పష్టమైన వైఖరిని ప్రభుత్వం ప్రజలకు తెలుపకపోవడం శోచనీయం అన్నారు.ప్రజలకు రక్షణ కల్పించే పోలీసులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆత్మరక్షణలో పడేలా చేసిందని రావుసుబ్రహ్మణ్యం తెలిపారు. పోలీసులు తో అనుచితంగా ప్రవర్తించిన మంత్రి,ఎంపీపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## కాంక్రీట్ తో రోడ్డు శుభ్రం చేశారు

**38వ వార్డు కౌన్సిలర్..జంగా సుజాత**




చిలకలూరిపేట: (ప్రజా పాలన)పట్టణంలోని 38వ వార్డు లో గల మదర్ దెరిస్సా కాలనీ నందు అమృత పథకం కింద గత ప్రభుత్వంలో నియమించిన వాటర్ లైన్ నిమిత్తం ఆరోజు సిమెంట్ రోడ్డు కటింగ్ చేయడం జరిగింది. శుక్రవారం ఆ రోడ్డు కటింగ్ మొత్తం కాంక్రీట్ తో నింపి, శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ జంగా సుజాత , వినాయకరావు, ఆరికట్ల భూలక్ష్మి ,కుప్పాల వెంకట్రావు, త్రివేణి,షేక్ నాగూర్ మీరావలి, ఆర్ దుర్గా నాయక్ పాల్గొనడం జరిగింది.

## ఘనంగా డా.కడియాల వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు



నరసరావుపేట ప్రజాపాలన : స్థానిక కడియాల హాస్పిటల్,పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం హాస్పిటల్ వైద్యులు డా. కడియాల వెంకటేశ్వరరావు 60 వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకల్లో పాల్గొన్న నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ డా.చదలవాడ అరవింద బాబు కేక్ కట్ చేసి డా.కడియాల వెంకటేశ్వర రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ మాట్లాడుతూ ప్రజా వైద్యుడిగా గుర్తింపు పొందిన డా. కడియాల వెంకటేశ్వరరావు నాకు తమ్ముడు లాంటివారని అన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో తన విజయానికి ఎంతో కృషి చేశారని అన్నారు.కడియాల వెంకటేశ్వరరావు స్వగ్రామం యలమంద టీడీపీకు గుండె కాయ లాంటిదని అన్నారు.భవిష్యత్తులో టీడీపీకి,నాకు అండగా వెంకటేశ్వరరావు,యలమంద గ్రామస్తులు నిలవాలని కోరారు.ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం టీడీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు సమక్షంలో డాకడియాల వెంకటేశ్వర రావు జన్మదిన వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## డాక్టర్ వైయస్సార్ కళ్యాణ మండపానికి స్థలం పరిశీలన



పొన్నూరు ఫిబ్రవరి18( ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు నియోజకవర్గం చేబ్రోలు గ్రామం లోని జమ్ముల దొడ్డి నందు వైయస్సార్ కళావేదిక నిర్మాణం కొరకు స్థలాన్ని శుక్రవారం పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య అధికారులు, పార్టీ నాయకులతో పరిశీలించారు. స్థల అనుకూలత, తగినంత వ్యాయం, పనుల నాణ్యత తదితర అంశాలను చర్చించారు. త్వరలో కళా వేదికలో నిర్మిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో స్థానిక వైయస్సార్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనరంజక పాలన కు నిదర్శనం వాలంటరీ వ్యవస్థ: ఎమ్మెల్యే కిలారి



పొన్నూరు ఫిబ్రవరి18( ప్రజా పాలన ప్రతినిధి) :అంకిత భావం తో నిష్పాక్షికంగా తమ విధులు నిర్వహిస్తున్న వాలంటీర్లు అభినందనీయులని పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్య అన్నారు. శుక్రవారం చేబ్రోలు మండలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు నిర్వహించిన గ్రామ సచివాలయ వాలంటీర్ల ఆత్మీయ సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మానస పుత్రిక లలో ఒకటైన వాలంటీర్ల వ్యవస్థను పటిష్ఠ పరిస్థితి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచించారు. అనంతరం వాలంటీర్లకు నూతన సంవత్సర 2022 డైరీలను అందరికీ శాసనసభ్యులు వారు అందజేయడం జరిగినది.తదనంతరం మండలంలోని గ్రామపంచాయతీ లన్నిటికీ పరిశుభ్రత క్లీన్ అండ్ గ్రీన్ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఫాగింగ్ మిషన్ ల ను పంచాయతీ సెక్రటరీ లకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్ శ్రీమతి బత్తుల అనురాధ , ఎంపీపీ శ్రీమతి కొక్కిలిగడ్డ సాహితీ ,డిసిఎంఎస్ డైరెక్టర్ కుర్రా పాములు, ఎంపీటీసీలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచులు తదితర పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## అన్నిగ్రామాల్లో ఘన వ్యర్థాల నిర్వహణ జరగాలి




రాజుపాలెం:ప్రజాపాలన : అన్ని గ్రామాల్లోని ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాల ద్వారా సంపద సృష్టి జరగాలని శాసనసభ్యులు లిఅంబటి రాంబాబులి ఆదేశించారు. శుక్రవారం మండలంలోని కొండమోడు గ్రామంలోని ఎస్ డబ్ల్యూ పి సి ( ఘనవ్యర్థాల నిర్వహణ )కేంద్రంలో జరిగిన సత్తెనపల్లి మండల ప్రజా ప్రతినిధుల,క్లాప్ మిత్రల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.క్లీన్ ఆంధ్రప్రదేశ్ ( క్లాప్) , జగనన్న స్వచ్ఛ సంకల్ప కార్యక్రమం ఐ టి సి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న అంబటి మాట్లాడుతూ.. ప్రతి ఇంటి నుండి వ్యర్థాల సేకరణ, విభజన, అనంతరం ఎస్ డబ్ల్యూ పి సి లో సంపద గా మారే వరకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయం చేసుకొని లక్ష్యాలను సాధించాలన్నారు. సత్తెనపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో సంపద సృష్టి జరిగేలా చర్యలు అందరూ తీసుకోవాలన్నారు. విద్యుత్తు, మంచినీరు, పిట్ల నిర్మాణాలు ఇతర వనరులు, వసతుల కల్పన పది రోజుల్లో పూర్తి కావాలని అధికారులు ఆదేశించారు. నందిగామ, కొండమోడు గ్రామాల మాదిరిగా అన్ని గ్రామాల ఎస్ డబ్ల్యూ పి సి లు తయారు కావాలన్నారు. వ్యర్థాలను సక్రమంగా నిర్వహిస్తే గ్రామాలు ఆరోగ్యం, ఆహ్లాదం ఆదాయం సమకూర్చుకుంటాయన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ, రాజుపాలెం మండల కన్వీనర్ ఏపూరి శ్రీనివాస్ రావు, మర్రి సుబ్బారెడ్డి, దొంతిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఐటిసి రిసోర్స్ పర్సన్ బొల్లయ్య, కోటేశ్వరరావు, అన్ని గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, కార్యదర్శులు, క్లాప్ మిత్రలు, గ్రీన్ గార్డ్,లు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమం, శ్రేయస్సే ఎమ్మెల్యే, ఆయన తనయుని లక్ష్యం

**ఆర్.బి.కె. అడ్వైజరీ బోర్డు కమిటీ చైర్మన్ కావూరి రమణారెడ్డి, పి ఎ సి యస్ చైర్మన్,బోయిన కేశవులు**




చీరాల : రైతుల సంక్షేమమే లక్ష్యంగా, వారి శ్రేయస్సే ధ్యేయంగా, రైతుబిడ్డ అయిన చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష?మూర్తి, ఆయన తనయులు కరణం వెంకటేష్‌బాబు లు, చేస్తున్న కృషి ప్రశంసనీయమని, ఆర్.బి.కె. అడ్వైజరీ బోర్డు కమిటీ చైర్మన్ కావూరి రమణారెడ్డి పి ఎ సి యస్ చైర్మన్,బోయిన కేశవులు అన్నారు.చీరాల మండలం లోని బోయినవారిపాలెం గ్రామ ఆర్ బి కె కేంద్రము నందు రైతులతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అందిస్తున్న సేవలపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రైతులు ధాన్యం కొనుగోలు విధానం గురించి,ఈ-క్రాప్ విధానం గురించి,బ్యాంకింగ్ సేవలు మరియు రుణాలు పొందే విధానం గురించి తెలియజేశారు.ఈ సందరరేగా ఆర్.బి.కె. అడ్వైజరీ బోర్డు కమిటీ చైర్మన్ కావూరి రమణారెడ్డి పి ఎ సి యస్ చైర్మన్,బోయిన కేశవులు మాట్లాడుతూ, రైతుల సమస్యలను ఎమ్మెల్యే, ఆయన తనయుని దృష్టికి తీసుకు వెళ్లిన వెంటనే, వారు పరిష్కరించే తీరు, స్పందించే విధానం జీవితాంతం గుర్తుండిపోయేలా మరువలేనిదన్నారు. నియోజకవర్గ అభివృద్ధి తో పాటు రైతుల యోగక్షేమాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం వారిలో ఉన్న గొప్పమనసుకు నిదర్శనమన్నారు. వారు మాట్లాడుతూ, రైతులు ఏమైనా ఇబ్బందులు ఎదు ర్కొంటున్నా, ఇతర సమస్యలు ఉన్నా,తమ దృష్టికి తెస్తే,వెంటనే ఎమ్మెల్యే కరణం బలరామకృష?మూర్తి, ఆయన తనయుడు వైసిపి యువనేత కరణం వెంకటేష్ బాబు ల దృష్టికి తీసుకుపోయి త్వరగా సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా కృషి చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి,చీరాల సొసైటీ సహకార బ్యాంక్ చైర్మన్ బోయిన కేశవులు, మండల వ్యవసాయ అధికారిణి సుమతి, ఆర్ బి కె, వి ఐ ఎ లు, రైతులు పాల్గొన్నారు.

## జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటాం - జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్ పర్సన్ రాచగొర్ల సుశీల



ఒంగోలు : జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్ పర్సన్ రాచగొర్ల సుశీల చెప్పారు. జిల్లా గ్రంథాలయాల సంస్థ సర్వసభ్య సమావేశం శుక్రవారం స్థానిక జిల్లా గ్రంథాలయంలో జరిగింది.గ్రంథాలయాల ఆధునికీ కరణకు చర్యలు తీసుకుంటున్నామని సుశీల అన్నారు.యువతీ, యువకుల విజ్ఞానం పెంపొందించడానికి, అవసరమైన పుస్తకాలు గ్రంథాలయాలలో కొనుగోలు చేస్తామన్నారు. పాఠకులకు అవసరమైన పుస్తకాల ఎంపిక, కొనుగోళ్లు, కంప్యూటర్లు, కొనుగోలు చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. గ్రంథాలయాలలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా చూడాలని అధికారులకు సూచించారు. అన్ని గ్రంథాలయాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. సమావేశంలో డి.ఈ.ఓ విజయభాస్కర్, సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసీ బి.శ్రీనివాసరావు, సమాచార పౌర సంబంధాల అధికారి టి.మోహన్‌రాజు, వయోజన విద్య డీడీ వెంకటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.కుమార్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద తిరునాళ్ళ ముగిసిందిగా.. ఇక ఈఓ బదిలీ యేనా?

**బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నేపాగ ప్రఫుల్ల శ్రీకాంత్**



పెనుగంచిప్రోలు ఫిబ్రవరి 18ప్రజాపాలనప్రతినిధి: పెను గంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి తిరుణాల సందర్భంగా ఏర్పడిన పరిస్థితుల దృష్ట్యా అసంతృప్తిని వ్యక్తం చేస్తూ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నెపాగ ప్రఫుల్ల శ్రీకాంత్, మండల అధ్యక్షురాలు కల్లూరు శ్రీవా ణి లు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం సరిగ్గా అమ్మవారి రంగుల మహోత్సవం సమయానికి ప్రస్తుత ఈ.ఓ ని తీసుకొచ్చి మళ్లీ కళ్యాణం ఐపోగానే మళ్లీ పంపించటం, మళ్ళీ అదే సమయానికి ఈ సంవ త్సరం కూడాను ఈ.ఓ శోభారాణినీ తీసుకురావటం లో ఆంతర్యం ఏమిటి? అని ప్రశ్నించారు. అర్చకులు గా బీసీ సామాజిక వర్గాలపై చిన్న చూపు ఎందుకని అన్నారు. ఎంతో వైభవంగా జరిగే కళ్యాణంనకు భక్తు లు, అమ్మవారి మాలధారణ స్వాములు పెద్దఎత్తు న,ఎంతో భక్తి శ్రద్ధలతో వస్తేఅమ్మవారి కళ్యాణం విష యంలో మాత్రం వేదోచ్చారణ కానీ, అసలు అమ్మవా రికి కామెంటరీ కానీ లేకుండా ఏక పక్షంగా, మూర?త్వం తో, సంబంధం లేని వారిని అర్హత లేని వారిని స్టేజ్ మీ ద ఎక్కించడం, అంతేకాక స్టేజ్ మీదకు ఎవరికి అవ కాశం లేకపోవడం (కొందరు పాలక మండలి సభ్యుల తో సహా)ఇష్టా రాజ్యంగా భక్తులు మనోభావాలు దెబ్బ తినే విధంగా, బాధతో వెళ్లవలసిన పరిస్తితి ఏర్పడిం దన్నారు. అసలు ఈ పరస్తితికి కారణం ఎవరు? అ ధికారులా? దేవస్థానం వారా? భాధ్యత ఎవరిది ? అ మ్మవారు అందరికీ దేవుడా లేక ఒక వర్గం, కొన్ని కు లాల వారికి మాత్రమేనా? అని ప్రశ్నించారు. అమ్మవా రి దగ్గర రాజకీయాలు, వివక్షలు అనవసరమైన విష యాలు అవసరమా అంటూ భక్తుల ఆవేదన చెందు తున్నారని తెలిపారు.

## జిల్లా కేంద్రం కోరుతూ పోస్టుకార్డుల ఉద్యమం



నర్సాపురం, ఫిబ్రవరి 18 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో చేపట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పంపనున్న 50 వేల పోస్టుకార్డుల ఉద్యమంలో భాగంగా శుక్రవారం నర్సాపురం మండలం చిట్టవరం గ్రామంలో తెదేపా మండల అధ్యక్షులు వాతాడి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో పోస్ట్ కార్డుల ఉద్యమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షులు గుత్తుల రాధాకృష్ణ, కుడిపూడి పార్థసారథి, యర్రంశెట్టి నాగేశ్వరరావు, కుడిపూడి వెంకటరావు, కొప్పునీడి నాగు, చిటికెన పెద్దిరాజు, పెదపాటి శాంతారావు, శీలబోయిన వెంకటేశ్వరరావు, మల్లాడి పెద్దిరాజు, బొక్కా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుటుంబ వివాహానికి హాజరైన ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలు



చిలకలూరిపేట: (ప్రజా పాలన)ప్రకాశం జిల్లా సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు పెద్ద సోదరుడు తలతోటి జయ మాణిక్యరావు కుమారుడు చార్లెస్ వివాహం నేడు శనివారం తూబాడు గ్రామంలోని వారి స్వగృహం నందు జరగనుంది. శని, ఆదివారాల్లో హైదరాబాదులో వివిధ కార్యక్రమాలలో ఎంపీ పాల్గొనాల్సి రావడంతో శుక్రవారమే ఎమ్మెల్యే కుటుంబాన్ని సందర్శించారు. తూబాడు చేరుకున్న ఎంపీకి ఎమ్మెల్యే సుధాకర్ బాబు ఆయన సోదరులు జయ మాణిక్యరావు, జయ రత్నబాబులతో కలిసి ఘన స్వాగతం పలికారు. సుధాకర్ బాబు కుటుంబ సభ్యులు ఎంపీకి తేనీటి విందు ఇచ్చారు. చాలా సమయం ఎంపీ వారితో గడిపారు. వరుడితో ముచ్చటించారు. ఎంపీ రావడం పట్ల సుధాకర్ బాబుతో పాటు ఆయన కుటుంబ సభ్యులు సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ డైరెక్టర్ విజయ కుమార్, మాల మహానాడు నాయకులు కూచిపూడి చంద్రం, పార్టీ నాయకులు నల్లమోతు బాబు, నల్లమోతు అమరేశ్వర రావు, జంగా ప్రసన్న కుమార్, వెంగళ రాయుడు, తాంత్ర పాపారావు, దేవభక్తుని రవీంద్ర, నల్లమోతు ఆంజనేయులు, నల్లమోతు సుబ్బారావు, గంగవరపు బ్రహ్మం, విప్పర్ల జక్రయ్య, ఇతర నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## చెరువులకు సాగర్ జలకళ



చిలకలూరిపేట:(ప్రజా పాలన )యద్లపాడు మండలంలోని సాగర్ కాలువ పెదనంది పాడు బ్రాంచి కెనాల్ నందు శుక్రవారం సాగర్ జల ప్రవాహం ఉధృతంగా ప్రవహించింది. మండలంలోని మైదవోలు ఎస్సీ కాలనీ, యడ్లపాడులోని ఎస్టీ కాలనీల సమీపాన కాలువ నిండుగా నీరు రావడంతో గట్టుపై నుంచి నీరు దూసుకువచ్చింది.మైదవోలు రక్షిత మంచినీటి చెరువు వైపు,అలాగే యడ్లపాడు ఎస్టీ కాలనీ, సీతమ్మ చెరువు భూముల వైపు జలమయంగా మారుతోంది.ఆయా గ్రామస్తులు సాగర్ కెనాల్ అధికారులకు సమాచారం అందించారు.

## 1930 లుక్ లో మెగా హీరో..!



క్రేజీ మల్టీస్టారర్ ఆర్ ఆర్ ఆర్‌లో యంగ్ టైగర్ ఎన్టీఆర్ తో కలిసి రామ్ చరణ్ నటించిన విషయం తెలిసిందే. జక్కన్న అత్యతం ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన ఈ మూవీ పాన్ ఇండియా లెవెల్లో దాదాపు 14 బారతీయ భాషల్లో కనీ వినీ ఎరుగని రీతిలో విడుదల కాబోతోంది. గత కొంత కాలంగా రిలీజ్ విషయంలో తర్జన భర్జన పడుతూ వచ్చిన మేకర్స్ ఎట్టకేలకు ఆర్ ఆర్ ఆర్ రిలీజ్ డేట్ ని మార్చి 25న ఫైనల్ చేసేశారు. దీంతో ఇద్దరు హీరోలు తమ తదుపరి ప్రాజెక్ట లపై దృష్టి పెట్టారు. ఎన్టీఆర్ .. కొరటాల శివతో చేయనున్న తన 30 వ ప్రాజెక్ట్ పై దృష్టిపెట్టారు. ఇదే తరహాలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తన తదుపరి చిత్రానికి వెళ్లి పోయాడు. శంకర్ తో చరణ్ ఓ భారీ మూవీని చేస్తున్న విషయం తెలిసిందే. ఆర్‌సి 15 అనే వర్కింగ్ టైటిల్ తో రూపొందుతున్న ఈ మూవీ ప్రస్తుతం వార్తల్లో నిలుస్తోంది. ఇటీవలే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ని రాజమండ్రిలో ప్రారంభించిన విషయం తెలిసిందే. అక్కడ హెవీ క్రౌడ్ మధ్య భారీ స్థాయిలో కీలక ఘట్టాలని చిత్రీకరిస్తున్నారు. చరణ్ ఇందులో టూ డైమెన్షన్స్ వున్న పాత్రల్లో కనిపించబోతున్నారంటూ వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఇందులో ఒక పాత్ర పొలిటిక్ లీడర్ గానూ.. మరో పాత్ర పవర్ ఫుల్ గా సాగే ప్రభుత్వ అధికారిగానూ వుంటుందని ఇప్పటికే ఓ వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ ఆసక్తికరమైన న్యూస్.. రామ్ చరణ్ టెర్రిఫిక్ లుక్ అంటూ ఓ ఫొటో నెట్టింట వైరల్ గా మారింది. ద్యుయల్ రోల్ లో రామ్ చరణ్ కనిపించనున్న ఈ మూవీలోని తండ్రి పాత్రకు సంబంధించిన స్టిల్ అంటూ ప్రచారం జరుగుతోంది. తండ్రి పాత్రకు సంబంధించిన వెర్షన్ అంతా 1930 నేపథ్యంలో వుంటుందని చెబుతున్నారు. ఈ పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ అంటూ ఓ ఫొటో తాజాగా బయటికి వచ్చింది. కోర మీసాలతో మ్యాన్లీగా ఈ లుక్ లో చరణ్ కనిపిస్తున్నారు. పంచెకట్టు.. పైన వైట్ టీషర్ట్ వేసుకుని చేతిలో బుల్లి డాగ్ ని పట్టుకుని చరణ్ కనిపిస్తున్న లుక్ ఆకట్టుకుంటోంది. పక్కాగా చెప్పాలంటే ఆర్ ఆర్ ఆర్ లో అల్లూరి సీతారామరాజు లుక్ ని పోలి వుండటం మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. అయితే ఇది నిజంగానే శంకర్ ఆర్‌సి15 కి సంబంధించిన స్టిల్లేనా అన్నది క్లారిటీ లేదు. కానీ సినిమాలో మాత్రం చరణ్ కు సంబంధించిన ఓ పాత్ర మాత్రం 1930 నేపథ్యంలో సాగుతుందని మాత్రం స్పష్టంగా తెలుస్తోంది. చరణ్ లుక్ మ్యాన్లీగా వుండటంతో లుక్ అదిరిందంటూ నెట్టింట అభిమానులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. సమకాలీన రాజకీయాలపై శంకర్ సంధిస్తున్న సెటైరికల్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. దిల్ రాజు శిరీష్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తోంది. వచ్చే ఏడాది అంటే 2023 సంక్రాంతికి థియేటర్లలో సందడి చేయనున్న ఈ మూవీలో అంజలి - జయరామ్ - సునిల్ - శ్రీకాంత్ - నవీన్ చంద్ర కీలక పాత్రల్లో నటిస్తుండగా ప్రధాన విలన్ గా దర్శకుడు ఎస్. జె . సూర్య నటిస్తున్నారు.

## మహేష్ సాంగ్ మామూలు సెన్సేషన్ కాదు ఇది..!




మన టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తున్న లేటెస్ట్ అండ్ మోస్ట్ అవైటెడ్ చిత్రం "సర్కారు వారి పాట" కోసం అందరికీ తెలిసిందే. దర్శకుడు పరశు రామ్ పెట్ల తెరకెక్కించిన ఈ చిత్రం నుంచి అభిమానులు మ్యూజిక్ లవర్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తూ వచ్చిన మొదటి సాంగ్ "కళావతి" రిలీజ్ అయ్యాక మొదటి సాంగే బిగ్గెస్ట్ చార్ట్ బస్టర్ అయ్యిపోయింది. థమన్ సంగీతం అందించిన ఈ సాంగ్ అందరి అంచనాలు అందుకొని భారీ రెస్పాన్స్ ని కొల్లగొట్టడం ఒకెత్తు అయితే ఈ సాంగ్ ఏకంగా విదేశాల్లో కూడా ట్రెండింగ్ అవ్వడం ఆశ్చర్యానికి లోను చేస్తుంది. అమెరికా, యూకే తదితర దేశాల్లో మొట్ట మొదటి సారిగా ఓ తెలుగు సాంగ్ ట్రెండింగ్ లో నిలవడం సర్కారు వారి పాట తోనే చెల్లింది అని ఇప్పుడు లేటెస్ట్ టాక్. మొత్తానికి అయితే ఓవర్సీస్ లో మహేష్ పవర్ ఏంటో మరోసారి ప్రూవ్ అయ్యిందని చెప్పాలి.

## తారక్ తర్వాత బన్నీతోనే.. ఆలియా హింట్!



సీత పాత్రలో నటిస్తోంది ఆలియా భట్. రామ్ చరణ్ అల్లూరి సీతారామరాజుగా కనిపించనుండగా అతడికి జోడీగా కనిపించనుంది. ఆలియా కనిపించేది కొన్ని నిమిషాలే అయినా తను తెరపై కనిపించినంతసేపూ కళ్లప్పగించాల్సిందే అన్నంతగా ఆ పాత్రను దర్శకధీరుడు రాజమౌళి డిజైన్ చేశారని టాక్ వినిపించింది. ఇదిలా ఉంటే ఆలియా కోసం టాలీవుడ్ స్టార్ హీరోలు పోటీ పడుతున్న సంగతి తెలిసిందే. చరణ్ సరసన డెబ్యూ ఇస్తున్న ఈ బ్యూటీ ఆ తర్వాత కూడా ఆర్.ఆర్.ఆర్ కోస్టార్ తారక్ తో జత కట్టనుంది. కొరటాల- ఎన్టీఆర్ సినిమాలో ఆలియాని కథానాయికగా ఫైనల్ చేసినట్టు ఇటీవల కథనాలొచ్చాయి. దీనిపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇంతలోనే ఓ ఇంటర్వ్యూలో ఆలియా చెప్పిన సంగతులు టాలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారాయి. చరణ్- ఎన్టీఆర్ తర్వాత బన్నీతో నటించేందుకు ఆలియా ఆసక్తిని కనబరచడం విశేషం. అంతేకాదు.. బన్నీని తాను ఎంతగా అభిమానిస్తుందో ఎక్స్ ప్రెస్ చేసేందుకు ఏమాత్రం వెనకాడలేదు. బన్నీకోసం తాను ఒక స్టోరి లైన్ కూడా చెప్పుకొచ్చింది ఆలియా. ఆ కథ ఎలా ఉంటుంది? అంటే అందులో బన్నీ నేను దుష్టశక్తులపై పోరాడతాం! అంటూ లైన్ చెప్పేసింది. ఇప్పుడు దర్శకరచయితలు ఈ లైన్ తో స్క్రిప్ట్ ని రెడీ చేస్తే వెంటనే దానికి సంతకం చేసేందుకు ఆలియాకు ఎలాంటి అభ్యంతరం లేదు. అంతేకాదు బన్నీలో క్వాలిటీస్ గురించి ఆలియా ఎంతో అందంగా చెప్పుకొచ్చింది. అతడు డ్యాన్సులు అదరగొడతాడని తన పని తీరు అద్భుతంగా ఉంటుందని కూడా పొగిడేసింది. ఎంతో స్టైలిష్ గా ఉంటాడని కూడా ఐకన్ స్టార్ కి కితాబిచ్చింది. చూస్తుంటే ఆలియా ఇక పర్మినెంట్ గా టాలీవుడ్ కే అంకితమవ్వడం ఖాయంగా కనిపిస్తోంది. చరణ్ - తారక్ - బన్నీ తర్వాత ఎవరితో నటిస్తుంది? అంటే .. అది కచ్చితంగా ప్రభాస్ అయ్యుండాలి. వరుసగా టాలీవుడ్ పాన్ ఇండియా స్టార్లకు సై అనేస్తుందన్నమాట. అలియా తన తదుపరి చిత్రం గంగూబాయి కతియావాడి రిలీజ్ ప్రమోషన్స్ లో బిజీగా ఉంది. ఇంటర్వ్యూల్లో తెలుగు హీరోల్లో తన ఫేవరెట్ల గురించి హింట్ ఇచ్చేస్తోంది. కేవలం స్టార్ హీరోలకు మాత్రమే!ననికూడా చెప్పేస్తోంది. భన్సాలీ హీరోయిన్ గా నటించాలన్న కోరిక ఫలించింది. అది గంగూబాయితో నిజమైంది కాబట్టి రెండవది బన్నీతో కలిసి పని చేయాలనుకుంటోంది. ఇదీ నెరవేరాలని ఆశిద్దాం. అల్లు అర్జున్ తో ఎలాంటి సినిమాలో నటించాలనుకుంటున్నారు? అంటే.. వెంటనే స్టోరీ లైన్ తనే చెప్పేసిందన్నమాట. ఇది చెప్పడానికి నేను ఫిల్మ్ మేకర్ ని లేదా రచయితను కాదని నాకు తెలుసు. కానీ బన్నీ చాలా స్టైలిష్ గా ఉంటాడు. స్టైలిష్ అంటే ఇక్కడ తొడుక్కునే దుస్తులు మాత్రమే కాదు. నేను అతని పనితీరు గురించి మాట్లాడుతున్నాను. అతను ఇలాంటి స్టైలిష్ లుక్ ను కలిగి ఉన్నాడు. అతను డ్యాన్స్ చేసే విధానం అద్భుతం. కెమెరాపై అతనికి అలాంటి కమాండ్ ఉంది. బహుశా మేం కలిసి పని చేస్తే.. ఒకవిధంగా ఈవిల్స్ తో పోరాడతాం అని చెప్పింది. దయచేసి ఎవరైనా ఇలాంటి కథను రాయాలని నేను భావిస్తున్నాను అని అంది. దర్శకరచయితలూ వింటున్నారా? మరోవైపు ఆలియ భట్ నటించిన భారీ పాన్ ఇండియా చిత్రం బ్రహ్మాస్త్ర రిలీజ్ కి రెడీ అవుతోంది. ఇందులో ప్రియుడు రణబీర్ కథానాయకుడిగా నటించాడు. నాగార్జున - అమితాబ్ వంటి టాప్ స్టార్లు ఉన్నారు. బ్రహ్మాస్త్ర తాజా టీజర్ అంతర్జాలంలోకి దూసుకెళ్లిన సంగతి తెలిసిందే.

## మెగాస్టార్ మళ్లీ అదే తప్పు చేస్తున్నారా..?




మెగాస్టార్ చిరంజీవి - మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కలిసి నటించిన సినిమా "ఆచార్య". సక్సెస్ ఫుల్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాని కొణిదెల ప్రొడక్షన్స్ సమర్పణలో మ్యాట్నీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై నిరంజన్ రెడ్డి - అన్వేష్ రెడ్డి నిర్మించారు. ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా 2022 ఏప్రిల్ 29న విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. అయితే అదే రోజున ఈ సినిమాని హిందీలో కూడా రిలీజ్ చేయనున్నారు. ప్రముఖ బాలీవుడ్ నిర్మాణ సంస్థ పెన్ స్టూడియోస్ వారు "ఆచార్య" చిత్రాన్ని హిందీలో డబ్ చేసి విడుదల చేయబోతున్నారు. ఈ విషయాన్ని పెన్ సంస్థ ఓ ప్రకటన ద్వారా వెల్లడించారు. తమ బ్యానర్ లో రూపొందిన 'గంగుభాయి కతియావాడి' సినిమా ఫిబ్రవరి 25న.. సినిమా అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్న 'ఆర్.ఆర్.ఆర్' చిత్రాన్ని హిందీలోనూ మార్చి 25న విడుదల చేయనున్నట్లు తెలిపారు. 'అటాక్ పార్ట్-1' మూవీని ఏప్రిల్ 1న.. 'జెర్సీ' హిందీ రీమేక్ ను ఏప్రిల్ 14న విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలోనే 'ఆచార్య' హిందీ వర్షన్ ను ఏప్రిల్ 29న విడుదల చేస్తున్నామని పెన్ స్టూడియోస్ సంస్థ సోషల్ మీడియా ద్వారా అధికారికంగా వెల్లడించింది. గతంలో చిరంజీవి నటించిన 'సైరా నరసింహారెడ్డి' సినిమాని పాన్ ఇండియా స్థాయిలో పలు ప్రధాన భారతీయ భాషల్లో రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. చిరంజీవికి బాలీవుడ్ లో పెద్దగా మార్కెట్ లేకపోయినా.. పాన్ ఇండియా మార్కెట్ ని లక్ష్యంగా చేసుకుని 'సైరా' సినిమాని హిందీలో రిలీజ్ చేసారు. రామ్ చరణ్ నిర్మించిన ఈ చిత్రం అక్కడ నష్టాన్నే మిగిల్చింది. ఇప్పుడు చెర్రీ నిర్మాణ భాగస్వామిగా ఉన్న "ఆచార్య" చిత్రాన్ని పెన్ స్టూడియోస్ సంస్థ హిందీలో విడుదల చేయడానికి రెడీ అయింది. దీంతో మెగాస్టార్ మళ్లీ అదే తప్పు చేస్తున్నాడనే కామెంట్స్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. కానీ ఈసారి నార్త్ లో కూడా చిరు మంచి లాభాలు రాబట్టి తన సత్తా ఏంటో బాలీవుడ్ బాక్సాఫీస్ కు చూపిస్తాడని మెగా ఫ్యాన్స్ నమ్ముతున్నారు. అందులోనూ 'ఆర్.ఆర్.ఆర్' సినిమాతో చరణ్ పాన్ ఇండియా స్టార్ గా మారిపోతారు. తనయుడి క్రేజ్ కూడా చిరంజీవికి కలిసొచ్చే అవకాశం ఉంది. కొరటాల శివ శైలిలో సందేశాత్మక అంశాలతో కూడిన కమర్షియల్ ఎంటర్టైనర్ గా 'ఆచార్య' చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నారు. ఇందులో చిరంజీవి సరసన కాజల్ అగర్వాల్.. రామ్ చరణ్ కు జోడీగా పూజా హెగ్డే హీరోయిన్లుగా నటించారు. రెజీనా కాసాండ్రా - సంగీత ప్రత్యేక గీతాల్లో కనిపించగా.. సోనూసూద్ - జిషు సేన్ గుప్తా - వెన్నెల కిశోర్ - పోసాని కృష్ణ మురళి - తనికెళ్ళ భరణి - సౌరవ్ లోకేష్ - అజయ్ కీలక పాత్రలు పోషించారు. మణిశర్మ సంగీతం సమకూరుస్తున్నారు. తిరునవుక్కరసు సినిమాటోగ్రఫీ అందించగా.. సురేష్ సెల్వరాజన్ ప్రొడక్షన్ డిజైనింగ్ చేశారు. నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న 'ఆచార్య' సినిమాకు సంబంధించిన నిర్మాణాంతర పనులు చివరి దశకు చేరుకున్నాయి.

## ఫైనల్ గా స్ట్రీమింగ్ కి వచ్చేసిన "బంగార్రాజు"..!



ఈ ఏడాది సంక్రాంతి బరిలో రిలీజ్ అయ్యి పండుగ సినిమాగా మారి సాలిడ్ హిట్ గా నిలిచిన చిత్రం ఏదన్నా ఉంది అంటే అది అక్కినేని వారి మరో క్రేజీ మల్టీ స్టారర్ చిత్రం "బంగార్రాజు" అనే చెప్పాలి. దర్శకుడు కళ్యాణ్ కృష్ణ అక్కినేని నాగార్జున మరియు నాగ చైతన్యల తో గత చిత్రం "సోగ్గాడే చిన్ని నాయన" కి సీక్వెల్ గా చేసిన ఈ సినిమా కూడా ఆ సినిమా తరహా లోనే మంచి హిట్ అయ్యి వారి ఖాతాల్లో మరో హిట్ గా నిలిచింది. మరి సంక్రాంతి కానుకగా రిలీజ్ అయ్యిన ఈ చిత్రం ఓటిటి లో ఎప్పుడెప్పుడు వస్తుందా అని కూడా ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురు చూడగా ఇప్పుడు ఫైనల్ గా అందుకు తెర పడింది.. ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు సొంతం చేసుకున్న జీ 5 ఓటిటి లో ఈరోజు ఫిబ్రవరి 18న డిజిటల్ ప్రీమియర్ గా అందరి ముందుకు వచ్చేసింది. మరి అప్పుడు ఎవరైనా మిస్ అయ్యి ఉంటే ఇక ఇప్పుడు నుంచి చూసేయొచ్చు.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, ఫూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయుతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com